



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం


తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక






ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :67 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ 10 బుధవారం డిసెంబర్2025



# హైదరాబాద్‌కు రానున్న కృత్రిమ బీచ్, టన్నెల్ అక్వేరియం

2

హైదరాబాద్ నగర పర్యాటకానికి సరికొత్త కళ రానుంది. నగరవాసులకు సముద్ర తీర అనుభూతిని అందించేందుకు కృత్రిమ బీచ్‌తో పాటు, దుబాయ్, సింగపూర్ తరహాలో టన్నెల్ అక్వేరియం, ఫ్లయింగ్ థియేటర్ వంటి భారీ ప్రాజెక్టులు అందుబాటులోకి రానున్నాయి. ఈ ప్రాజెక్టుల ఏర్పాటు కోసం పలు సంస్థలు నేడు ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాలు (ఎంవోయూ) కుదుర్చుకోనున్నాయి.ప్రాజెక్టు భాగస్వామి హరి దామెర వెల్లడించిన వివరాల ప్రకారం కొత్వాల్‌గూడలో 35 ఎకరాల విస్తీర్ణంలో రూ.235 కోట్ల వ్యయంతో ఈ కృత్రిమ బీచ్‌ను ఏర్పాటు చేయనున్నారు. స్పెయిన్ సాంకేతిక సహకారంతో నిర్మించే ఈ బీచ్‌లో సాధారణ ప్రజలు సేద తీరడంతో పాటు బోటింగ్ వంటివి కూడా ఆస్వాదించవచ్చు.

- కొత్వాల్‌గూడ వద్ద కృత్రిమ బీచ్ ఏర్పాటు
- దుబాయ్, సింగపూర్ తరహాలో టన్నెల్ అక్వేరియం, ఫ్లయింగ్ థియేటర్
- వికారాబాద్‌లో పర్యాటకుల కోసం ప్రత్యేక క్యారవాన్ పార్క్
- భారీ పెట్టుబడులతో ప్రభుత్వంతో ఒప్పందాలు కుదుర్చుకున్న సంస్థలు

# రెండో రోజే పెట్టుబడుల వెల్లువ



2

- 1.04 లక్షల కోట్ల భారీ ఒప్పందాలు %-% భవిష్యత్ తెలంగాణకు కొత్త దిశ
- ఆహారం- వ్యవసాయం- దినసరి వినియోగ రంగాల్లో భారీ పెట్టుబడులు
- ఎలక్ట్రానిక్స్-తయారీ-శక్తి రంగాల్లో విస్తరణ వేగం
- డిజిటల్ వసతులు, డేటా కేంద్రాలు, ఔషధ- జీవసాంకేతిక రంగాలకు బలమైన స్పందన

హైదరాబాద్, డిసెంబర్ 9 (
తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రెండో రోజు భారత్ ఫ్యూచర్ సిటీలో పెట్టుబడుల ప్రవాహం మరింత వేగమందుకుంది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వరుసగా సమావేశాలు, అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకుంటూ రాష్ట్ర పరిశ్రమలకు కొత్త దిశను చూపించారు. ఒక్కరోజులోనే ?1,04,350 కోట్ల పెట్టుబడులు రావడం తెలంగాణ అభివృద్ధి శక్తిని మరోసారి నిరూపించింది. ఈ ఒప్పందాలు తెలంగాణను 2047 నాటికి అత్యుత్తమ అభివృద్ధి రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యానికి బలమైన పునాది వేస్తున్నాయనే అభిప్రాయం వెల్లువెత్తుతోంది. ఆహారం, వ్యవసాయం, దినసరి వినియోగ ఉత్పత్తుల రంగాల్లో రెండో రోజు పెట్టుబడులు విశేషం. గోద్రేజ్ పరిశ్రమలు 40 ఎకరాల్లో పాల ఉత్పత్తి సామర్థ్యాన్ని రోజుకు 5 లక్షల లీటర్లకు పెంచేందుకు ?150 కోట్లు కేటాయించగా, ఫెర్టిస్ భారత్ పరిశోధన, అరుదైన చక్కెరలు, ప్రత్యేక పంట పోషకాలు కోసం మొత్తం ?2,200 కోట్లు పెట్టుబడి చేస్తోంది.

# ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు

- తెలంగాణ మోడల్ 2047తో రాష్ట్ర గృహ నిర్మాణ దిశను మార్చనున్నామన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- అఫోర్డబుల్ హౌసింగ్ కోసం సరికొత్త విధాన రూపకల్పన %-% తెలంగాణను జాతీయ మోడల్‌గా తీర్చిదిద్దే లక్ష్యం



2

హైదరాబాద్, డిసెంబర్ 9
రాష్ట్రంలోని ప్రతి కుటుంబం గౌరవప్రదంగా, ఉన్నత ప్రమాణాలతో జీవించేందుకు సొంత ఇంటి వసతి కల్పించడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ మహా సంకల్పమని గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రైజింగ్ 2047%-%గ్లోబల్ సమ్మిట్ రెండో రోజు భారత్ ఫ్యూచర్ సిటీలో జరిగిన 'అఫోర్డబుల్ హౌసింగ్ పాలసీ ఫర్ అర్బన్ ఫ్యూచర్ %-% తెలంగాణ మోడల్ 2047' కార్యక్రమంలో పాల్గొని ఆయన కీలక ఉపన్యాసం చేశారు.

# జాతీయ హస్తకళా అవార్డుల ప్రదానోత్సవం

## శిల్పుల కృషిని ప్రశంసించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- 2023, 2024 హస్తకళా పురస్కారాల పంపిణీ
- భారతీయ హస్తకళలకు ప్రపంచవ్యాప్త గుర్తింపు
- ఓడీఓపీ, జిఐ ట్యాగ్‌ల ప్రాధాన్యాన్ని రాష్ట్రపతి వివరణ



2

# రెండో రోజు పెట్టుబడుల వెల్లువ

కేజేఎస్ ఇండియా, వింటేజ్ కాఫీ, రిలయన్స్ వినియోగ ఉత్పత్తుల విభాగం కలిసి ఆహార దినసరి రంగంలో వేల కోట్ల పెట్టుబడులతో ముందుకొచ్చాయి. ఈ విభాగంలోనే వేలాది ఉద్యోగాలు ఏర్పడనున్నాయి. ఎలక్ట్రానిక్స్, తయారీ, శక్తి రంగాల్లోనూ తెలంగాణ ఆకర్షణ ప్రత్యేకంగా కనిపించింది. కేన్స్ సాంకేతిక సంస్థ వెయ్యి కోట్లకు పైగా పెట్టుబడితో తయారీ సామర్థ్యాన్ని విస్తరించనుండగా, ఆర్‌సీటీ శక్తి సంస్థ మూడు దశల్లో ?2,500 కోట్లు పెట్టబోతోంది. అక్యలాన్ నెక్సస్ సంస్థ స్వచ్ఛ శక్తితో నడిచే 50 మెగావాట్ల శక్తి సామర్థ్యం కలిగిన శూన్య ఉద్గారాల డేటా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రకటించింది. తద్వారా తెలంగాణను దేశంలోనే తొలి స్వచ్ఛ శక్తి ఆధారిత డేటా కేంద్ర హబ్గా మార్చే దిశగా అడుగులు పడుతున్నాయి. డిజిటల్ మౌలిక వసతులు, డేటా కేంద్రాల రంగంలో రాష్ట్రానికి అద్భుత స్పందన లభించింది. జేఎస్‌కే వసతుల సంస్థ ?9,000 కోట్లు, ఏజీపీ సమూహం ?6,750 కోట్లు పెట్టబోతుండగా, ఇన్ఫ్రాకీ డేటా పార్కులు 150 ఎకరాల విస్తీర్ణంలో 1 గిగావాట్ల సామర్థ్యం కలిగిన కృత్రిమ మేధస్సుకు అనువైన డేటా పార్కును ?70,000 కోట్ల పెట్టుబడితో నిర్మించనుంది. పర్వ్యూ సమూహం 3,000కు పైగా ఉద్యోగాలు కలిగిన సేవా కేంద్రంతో పాటు 50 మెగావాట్ల శక్తి సామర్థ్యంతో కూడిన కృత్రిమ మేధస్సు డేటా కేంద్రం నిర్మించనుంది.

ఔషధ, జీవసాంకేతిక, పరిశోధనా రంగాలు తెలంగాణకు ఎన్నాళ్లుగానో బలమైన ఆధారం. ఈసారి ఒప్పందాలు ఈ విభాగాన్ని మరింత శక్తివంతం చేశాయి. హెటెరో సమూహం రూ. 1,800 కోట్ల భారీ పెట్టుబడితో పెద్ద పరిమాణంలో ఔషధ తయారీ కేంద్రాన్ని ఏర్పాటుచేయనుండగా, భారత్ బయోటెక్ రూ. 1,000 కోట్ల పరిశోధన%–%తయారీ కేంద్రాన్ని ప్రతిపాదించింది. అవరోబిందో ఫార్మా రూ. 2,000 కోట్లు, గ్రాన్యూల్స్ ఇండియా రూ. 1,200 కోట్లు, బయాలాజికల్ ఈ రూ. 3,500 కోట్లు వెచ్చించి గ్రీన్ ఫార్మా నగర అభివృద్ధికి బలమైన తోడ్పాటు అందించాయి. ఈ రంగాల్లో దాదాపు 15,000కు పైగా ఉద్యోగాలు సృష్టించబడనున్నాయి. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రెండోరోజు కుదిరిన ఒప్పందాలు ఒక స్పష్టమైన సందేశం ఇస్తున్నాయి భవిష్యత్ పరిశ్రమలు, కృత్రిమ మేధస్సు ఆధారిత డేటా వసతులు, స్వచ్ఛ శక్తి, ఔషధ జీవసాంకేతిక రంగాల్లో తెలంగాణ దేశానికి మాత్రమే కాకుండా ఆసియా ప్రాంతానికే ప్రధాన పెట్టుబడి కేంద్రంగా ఎదుగుతోంది. .

# ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు

మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రూపొందిస్తున్న తెలంగాణ మోడల్ ఆఫ్ అఫోర్డబుల్ హౌసింగ్ %–% 2047 నగరీకరణ వేగంగా పెరుగుతున్న ఈ తరుణంలో దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఆర్థికంగా అందుబాటులో ఉండే, పర్యావరణానికి అనువైన, సాంకేతికత ఆధారిత గృహ నిర్మాణ విధానానికి తెలంగాణ దిశా నిర్దేశం చేస్తోందని తెలిపారు. "అభివృద్ధి నగరాల్లో మాత్రమే కాదు, రాష్ట్రంలోని ప్రతి కుటుంబ జీవితంలో ప్రతిఫలించాలి. అదే మా లక్ష్యం" అని ఆయన అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో ఇందిరమ్మ పథకం ద్వారా 42 లక్షల ఇళ్లు నిర్మించగా, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే ధోరణిలో ముందుకు సాగుతోందని మంత్రి గుర్తుచేశారు. ప్రస్తుతం 3.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉండగా, మధ్య తరగతి కుటుంబాల కోసం గృహనిర్మాణ సంస్థలు, రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ ద్వారా సుమారు ఒక లక్ష గృహాలు నిర్మిస్తున్నామని వివరించారు. పట్టణ ప్రాంతాల అవసరాలకు అనుగుణంగా సమతుల్య అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్న 'గృహ నిర్మాణ తెలంగాణ నమూనా %–% 2047' వైపు ప్రభుత్వం చారిత్రక అడుగులు వేస్తోందని స్పష్టం చేశారు. ప్రభుత్వ%–%ప్రైవేటు భాగస్వామ్యంతో రీజినల్ రింగ్ రోడ్ మరియు ఔటర్ రింగ్ రోడ్ మధ్యలో కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు తరహాలో పేద, మధ్య తరగతి ప్రజల కోసం భారీ గృహ నిర్మాణ ప్రణాళిక రూపొందిస్తున్నామని మంత్రి వెల్లడించారు. కొత్తగా సిద్ధం చేస్తున్న అఫోర్డబుల్ హౌసింగ్ విధానంలో ఇటీవల ప్రకటించిన జోన్లకు అనుగుణంగా ప్రత్యేక మార్గదర్శకాలు అమలు చేస్తామని చెప్పారు. ఈ విధానం దేశవ్యాప్తంగా గృహనిర్మాణ అభివృద్ధికి ఒక మార్గదర్శకంగా నిలుస్తుందన్న నమ్మకాన్ని మంత్రి వ్యక్తం చేశారు. "సొంత ఇంటి కల ప్రతి కుటుంబానికి నెరవేరాలన్నదే ప్రభుత్వం పెట్టుకున్న పెద్ద లక్ష్యం. తెలంగాణ మోడల్ దేశానికి గర్వకారణమవుతుంది" అని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రపంచ బ్యాంకు ప్రతినిధి అభిజిత్ శంకర్ రే, రాంకీ సంస్థ సిఎమ్‌డీ నందకిషోర్, హడ్‌కో ఎండి వి. సురేష్, క్రెడై అధ్యక్షుడు జి. రామ్ రెడ్డి, ఏఎస్‌బీఎల్ సీఈఓ అజితేష్, సిబిఆర్‌ఈ ప్రతినిధి ప్రీతం మెహెరా తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా, ప్రోత్సహించినా క్రిమినల్ చర్యలు..

## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

చిత్తూరు డిసెంబర్, డిసెంబర్ 09 :
లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా, ప్రోత్సహించినా క్రిమినల్ చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరం నందు పిసి %ఉ% పి ఎన్ డి టి చట్టం కింద జిల్లా స్థాయి బహుళ సభ్యుల అప్రూవింగ్ అథారిటీ మరియు సలహాల పై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వాసుపత్రులలోఎక్కువ శాతం కాన్పులు జరగాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా ప్రోత్సహించినా చట్ట రీత్యా నేరమని అటువంటి సెంటర్లను సీజ్ చేయాలన్నారు. అలాగే సమాజంలో స్త్రీ, పురుషులు ఇరువురు సమానమేనని, నిజానికి పురుషుడి కంటే స్త్రీ ఏ విషయంలోను తక్కువ కాదని తెలిపారు. అన్ని రంగాల్లోనూ స్త్రీలు మగవారితో సమానంగా ముందుకు సాగుతున్నారన్నారు. పుట్టబోయేది ఆడ శిశువు అని తెలియగానే కొన్ని సందర్భాల్లో గర్భస్రావానికి సిద్ధ పడుతున్నారని ఇది చాలా బాధాకరం అని, ఇటువంటి సంఘటనలు రూపు మాపడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లింగ ఎంపిక నిషేధ చట్టం తీసుకు వచ్చి కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో డేకాయ్ ఆపరేషన్లు పటిష్టంగా అమలు పరిచి, జిల్లాలో స్త్రీ నిష్పత్తిని గణనీయంగా పెంచుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రవేటు 78 స్కానింగు సెంటర్లలో ఏప్పటికప్పుడు అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి పూర్తిస్థాయిలో నివేదికలను అందించాలన్నారు.అలాగే రిజిస్టర్లు, రికార్డులు,ఓపెన్ నిర్వహణ తాలూకా రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని, కంప్యూటర్ డేటాను కూడా పరిశీలన చేయాలన్నారు. ఎక్కడైనా లింగ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నా సమాచారం అందించాలని వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. అటువంటి స్కానింగు సెంటర్ల పై అధికారుల బృందంతో వెళ్ళి విచారణ చేసి రుజువైతే ఆయా స్కానింగు సెంటర్లను సీజ్ చేసి,జరిమానా వేసి జైలు శిక్ష విధించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కూడా గర్భిణీలకు సుఖప్రసవాల జరగాలన్నారు. శస్త్ర చికిత్సలు ఎక్కువగా జరగకుండా చూడవలసిన బాధ్యత డాక్టర్లపై ఉన్నదని తెలిపారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సుఖప్రసవాలు జరిగేలా చూడాలన్నారు. ముఖ్యంగా జిల్లాలో జరిగే అబార్షన్స్ ప్రైవేట్ మరియు గవర్నమెంట్ నందు జరిగే వాటిని ఏఎన్ఎం, ఆశ వారిగా ప్రోగ్రాం అధికారులతో ప్రతి కేసును ప్రశ్నావళితో వెరిఫై చేసి రిపోర్ట్ సబ్మిట్ చేయాలన్నారు. ఆర్ఎంపి డాక్టర్లు చట్ట నిబంధనల ప్రకారం గుర్తింపు లేనిచో అట్టి వాటిని మూసి వేసేలాచర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గ ప్రోగ్రాం అధికారులను నియమించి అబాషన్స్ కేసులు అన్నింటిని వెరిఫై చేసి వాటి యొక్క కారణాలను నివేదిక ద్వారా తెలుపాలన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు వైద్య సిబ్బందితో కలసి పిహెచ్ సి పరిధిలో జరిగే అబార్షన్ పై నిఘ ఉంచి నివేదిక సమర్పించాలని తెలిపారు. జిల్లాలో పిసి %ఉ%పి ఎన్ డిటి చట్టమును పటిష్టంగా అమలు చేయుట కొరకు న్యాయ శాఖ, పోలీసు శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మరియు వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పిసి%ఉ%పిఎన్.డిటి చట్టంపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టి ప్రజలకు చట్టంలోని శిక్షలు, జరిమానాల గురించి తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.డిటి సుధారాణి, డా.వెంకట ప్రసాద్, డా.హనుమంతరావు, డా.ప్రవీణ్, డా.అనిల్ కుమార్, డా.అనూష, డా.లత, డా.ఉషశ్రీ, ఇంద్రాణి, మహేష్ సిఐ, రామకృష్ణ పబ్లిక్ ప్రాసిక్యూటర్, శేషాద్రి, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయమూర్తులతో ముందస్తు జాతీయ లోక్ అదాలత్ మీటింగ్:"

కడప ాడిసెంబర్ 9.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా గౌరవ డాక్టర్ సి.యామిని, చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు 13-12-2025 వ తేదీన జరగబోయే జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా ముందస్తు జాతీయ లోక్ అదాలత్ మీటింగ్ ను కడప న్యాయమూర్తులతో గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఛాంబర్ నందు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ 13-12-2025 వ తేదీన జరగబోయే జాతీయ లోక్ అదాలత్ నందు రాజీ కాగల కేసుల గురించి చర్చించడం జరిగినది. ఎక్కువ సంఖ్యలో కేసులు రాజీ అయ్యేవిధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలియజేశారు. W.P.No. 116/2024, తేదీ: 26-11-2025 ప్రకారము గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారి ఆదేశానుసారముగా ట్రాఫిక్ రూల్స్ ను ఉల్లంఘించిన వారు వారిపై ఉన్న పెండింగ్లో ఉన్న ట్రాఫిక్ చలానాలను రాబోయే జాతీయ లోక్ అదాలత్ లో అనగా 13-12-2025 వ తేదీన జరిగే గౌరవనీయ జాతీయ లోక్ అదాలత్ లో సెటిల్ చేసుకొని, సదరు జురడిక్షన్లో ఉన్న జాతీయ లోక్ అదాలత్ బెంచ్ లో కాంపౌండ్ చేసుకోగలరని ఉత్తర్వులు జారీ చేశారు అనే అంశాలను వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాజంపేట గౌరవ మూడవ అదనపు జిల్లా న్యాయమూర్తి మరియు ఇంచార్జ్ ఫోక్సో కోర్టు న్యాయమూర్తి ఎస్.ప్రవీణ్ కుమార్, కడప నాల్గవ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.దీన బాబు, కడప ఏడవ అదనపు జిల్లా న్యాయమూర్తి జీ.రమేష్ కుమార్, కడప ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ కె.ప్రత్యూష కుమారి, ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె.భార్గవి, మొబైల్ కోర్టు జడ్జి ఆశ ప్రియ, మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ జి.విజయలక్ష్మి, కడప ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎం రేష్మ, పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు రానున్న కృత్రిమ బీచ్, టన్నెల్ అక్వేరియం

డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు కూడా ఇది కేంద్రంగా నిలుస్తుంది. ప్రవేశ రుసుము సుమారు రూ. 200 వరకు ఉండవచ్చని ఆయన తెలిపారు.ఇక దుబాయ్, సింగపూర్‌లలో ఉన్న తరహాలోనే నీటి అడుగున నడుస్తూ జలచరాలను వీక్షించే అనుభూతినిచ్చేలా టన్నెల్ అక్వేరియం రానుంది. కెడార్ అనే సంస్థ రూ. 300 కోట్లతో దీనిని నిర్మించనుంది. దీంతో పాటు, ఫ్యూచర్ సిటీలో వంద ఎకరాల్లో వెయ్యి కోట్ల పెట్టుబడితో అంతర్జాతీయ సాంస్కృతిక కేంద్రం కూడా ఏర్పాటు కానుంది.వీటితో పాటు హైదరాబాద్ సమీపంలోని వికారాబాద్‌లో పర్యాటకుల కోసం ప్రత్యేకంగా క్యారవాన్ పార్కును ఏర్పాటు చేయనున్నారు. వాహనాలకు పార్కింగ్, చార్జింగ్, బస, ఆహార సదుపాయాలు ఇక్కడ ఉంటాయి. మరోవైపు, ఫ్యూచర్ సిటీలో ప్రత్యేక అనుభూతినిచ్చే ఫ్లయింగ్ థియేటర్‌ను కూడా నిర్మించనున్నారు. పర్యాటక రంగంలో ఉపాధి అవకాశాలు పెంచేందుకు 'స్కూల్ ఆఫ్ టూరిజం ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ ప్రాజెక్ట్స్ (స్టెప్)'ను కూడా ప్రారంభించనున్నారు.

# ఆంధ్రప్రదేశ్ క్రియేటివ్ ఎకానమీకి గ్లోబల్ అవకాశాలు

డిజిటల్ డిజైన్, క్రియేటివ్ నైపుణ్యాలు, కంటెంట్ నిర్మాణంఇవి భవిష్యత్ ఉద్యోగాల్లో కీలకమైన నైపుణ్యాలుగా మారుతున్నాయని, ఈ రంగాల్లో లక్షలాది మంది యువతకు శిక్షణ, అవకాశాలు అందించాలన్న సంకల్పంతోనే ఈ కార్యక్రమం చేపట్టినట్లు మంత్రి తెలిపారు. "క్రియేటివ్ రంగం అనేది ఆర్థికాభివృద్ధికి కొత్త ఇంధనం. కాన్వా వంటి ప్రపంచ స్థాయి వేదికలు యువతకు నైపుణ్యాలు నేర్పడంలో కీలక పాత్ర పోషిస్తాయి" అని ఆయన అన్నారు. అమరావతి గ్లోబల్ స్థాయి నవీన కేంద్రంగా ఎదుగుతోందని, ప్రభుత్వం సృజనాత్మక పరిశ్రమలకు మౌలిక వసతులు, పెట్టుబడులు, శిక్షణ కేంద్రాలు అందించేందుకు సిద్ధంగా ఉందని లోకేష్ స్పష్టం చేశారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో క్రియేటివ్ రంగం వాటా భారీగా పెరగబోతుందనే నమ్మకాన్ని మంత్రి వ్యక్తం చేశారు.

# మణిపూర్‌లో వీరశహీదులకు అస్సాం రైఫిల్స్ నివాళి

ఇంఫాల్, డిసెంబర్ 9 :
స్పియర్ కార్ప్స్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న అస్సాం రైఫిల్స్ దళాలు మణిపూర్‌లోని మోదీ, తెంగ్నూపాల్ ప్రాంతాల్లో దేశం కోసం పరమ త్యాగం చేసిన వీర సైనికులను స్మరించాయి. డిసెంబర్ 7 మరియు 8 తేదీల్లో నిర్వహించిన పుష్పాంజలి కార్యక్రమాలలో అధికారులు, సిబ్బంది ఘనంగా పాల్గొన్నారు. 2001లో వీరమరణం పొందిన రైఫిల్మన్ రాకేష్ సింగ్, 1956లో పరమ త్యాగం చేసిన రైఫిల్మన్ లాప్కా డామ్‌డమ్‌ల సేవలను ఈ సందర్భంగా అధికార ప్రతినిధులు స్మరించారు. దేశం కోసం తమ ప్రాణాలర్పించిన ఈ యోధుల ధైర్యసాహసాలను గుర్తుచేసుకుంటూ, వారి త్యాగం దేశ సైనిక చరిత్రలో ప్రత్యేక పుటగా నిలిచిపోతుందని సైనిక అధికారులు పేర్కొన్నారు. అస్సాం రైఫిల్స్ సిబ్బంది తమ సహచరుల కలను ముందుకు తీసుకెళ్లే బాధ్యతను మరోసారి స్పష్టంగా వ్యక్తం చేశారు. ఈ విధమైన కార్యక్రమాలు సైన్యంలో ఉన్న ఐక్యత, సేవాభావాన్ని మరింత బలపరుస్తాయని అధికారులు అభిప్రాయపడ్డారు. తమ జీవితాలను దేశ భద్రత కోసం అర్పించిన సైనికులు ప్రతి తరానికి మార్గదర్శకులుగా నిలుస్తారని, వారి వీరోచిత గాథలు సైన్యంలో సేవచేయాలన్న స్ఫూర్తిని యువతలో పెంచుతాయని సైనిక వర్గాలు పేర్కొన్నాయి. మోదీ, తెంగ్నూపాల్ ప్రాంతాల్లో జరిపిన ఈ నివాళి కార్యక్రమాలు మణిపూర్ ప్రజలు, సైనికుల మధ్య అనుబంధాన్ని మరింత దృఢతరం చేశాయి.

# భారత్‌లో మైక్రోసాఫ్ట్ అత్యంత భారీ పెట్టుబడి...

ప్రముఖ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ భారత్‌లో అత్యంత భారీ పెట్టుబడికి సిద్ధమైంది. దేశంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగాన్ని బలోపేతం చేసేందుకు ఏకంగా రూ. 1.5 లక్షల కోట్లు (17.5 బిలియన్ డాలర్లు) పెట్టుబడిగా పెట్టనున్నట్లు ప్రకటించింది. మంగళవారం నాడు ప్రధాని నరేంద్ర మోదీతో మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల సమావేశమైన అనంతరం ఈ కీలక ప్రకటన వెలువడింది.ఆసియాలోనే మైక్రోసాఫ్ట్ పెడుతున్న అతిపెద్ద పెట్టుబడి ఇదేనని సత్య నాదెళ్ల తెలిపారు. రానున్న నాలుగేళ్లలో (2026-2029) ఈ నిధులను వెచ్చించనున్నట్లు కంపెనీ పేర్కొంది. ఈ పెట్టుబడి ద్వారా భారత్‌లో ఏఐకి అవసరమైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యాల అభివృద్ధి, సామర్థ్యాల పెంపునకు కృషి చేస్తామని ఆయన వివరించారు. ఈ సమావేశంపై సత్య నాదెళ్ల ఎక్స్ వేదికగా స్పందిస్తూ, "భారత్ ఏఐ అవకాశాలపై ప్రధాని మోదీతో స్ఫూర్తిదాయకమైన చర్చ జరిగింది. దేశ ఆశయాలకు మద్దతుగా ఈ పెట్టుబడి పెడుతున్నాం" అని పేర్కొన్నారు.ఈ ప్రకటనపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. "ఏఐ విషయంలో ప్రపంచం భారత్ వైపు ఆశాభావంతో చూస్తోంది. సత్య నాదెళ్లతో ఫలవంతమైన చర్చ జరిగింది. ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడికి భారత్‌ను ఎంచుకోవడం సంతోషకరం" అని మోదీ తన పోస్ట్‌లో తెలిపారు. దేశ యువత ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని, ఏఐ శక్తిని సృజనాత్మకంగా వినియోగించుకుంటుందన్న విశ్వాసాన్ని ప్రధాని వ్యక్తం చేశారు.ఇప్పటికే భారత్‌లో హైదరాబాద్, పుణే వంటి నగరాల్లో బలమైన కార్యకలాపాలు నిర్వహిస్తున్న మైక్రోసాఫ్ట్ తాజా పెట్టుబడి... దేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు, స్టార్టప్‌లకు భారీ ఊతమిస్తుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# సోనియా గాంధీకి ఢిల్లీ కోర్టు నోటీసులు

1983 ఏప్రిల్‌లో సోనియా గాంధీకి భారత పౌరసత్వం లభించగా, అంతకుముందే 1980లో న్యూఢిల్లీ నియోజకవర్గ ఓటర్ల జాబితాలో ఆమె పేరును చేర్చారని పిటిషనర్ ఆరోపించారు. ఫోర్జరీ, తప్పుడు పత్రాలు సమర్పించడం వల్లే ఇది సాధ్యమైందని, దీనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరారు. అయితే, ఈ పిటిషన్‌ను మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు సెప్టెంబర్ 11న కొట్టివేసింది.కింది కోర్టు తీర్పును సవాలు చేస్తూ త్రిపాఠి ప్రత్యేక కోర్టును ఆశ్రయించారు. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది పవన్ నారంగ్ వాదనలు వినిపించారు. వాదనలు విన్న ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించి, ప్రతివాదులకు నోటీసులు జారీ చేశారు. తదుపరి విచారణను 2026 జనవరి 6వ తేదీకి వాయిదా వేశారు.గతంలో మెజిస్ట్రేట్ కోర్టు, రాజ్యాంగంలోని ఆర్టికల్ 329 ప్రకారం ఎన్నికల సంబంధిత అంశాలలో న్యాయస్థానాల జోక్యం పరిమితంగా ఉంటుందని పేర్కొంటూ పిటిషన్‌ను తోసిపుచ్చింది. అయితే, ఇది ఎన్నికల ప్రక్రియకు సంబంధించినది కాదని, ఫోర్జరీ వంటి క్రిమినల్ నేరానికి సంబంధించినదని పిటిషనర్ వాదిస్తున్నారు. ఈ అంశం గతంలో రాజకీయంగానూ చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే.

# స్థానిక ఎన్నికలలో గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులనే గెలిపించండి.

### -కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధికారప్రతినిధి వరికుప్పల సుధాకర్.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
తెలంగాణ రాష్ట్రములో స్థానిక ఎన్నికలో గ్రామలలో సర్పంచ్, వార్డు మెబర్ల ఏన్నిక నగారా యోగిన తరుణములో... ఇబ్రహీంపట్నం నియోజకవర్గములో నియోజిక వర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సారథ్యములో గ్రామా గ్రామాన కాంగ్రెస్ జెండా ఎగరాలి. అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డ్ మెంబెర్స్ అబ్యర్థులను గెలిపించుకోవాల్సిందిగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజలకు కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధికారప్రతినిధి వరికుప్పల సుధాకర్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రములో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది ఎమ్మెల్యే గ్రామాలలో అభివృద్ధికి పాటుపడే నాయకుడు కనుక గ్రామాలలో సర్పంచ్ లు కూడా అధికార పార్టీకి చెదినవారైతే గ్రామములో అభివృద్ధి పనులు ఎక్కువుగా తీసుకురాగలుగుతారు. గ్రామాలు త్వరితగతిన అభివృద్ధి చెందితాయి కనుక విద్యవంతులు, రైతులు, మహిళలు, అందరూ ఆలోచనచేయండి అధికారపార్టీ అభ్యర్థులను దీవించండని కోరుతున్నాను. అధేవిధముగా గ్రామాలలో నాయకులు, కార్యకర్తలు అందరూ సమన్వయముతో కలిసికట్టుగా పనిచేయాలని కోరుతున్నాను. తెలంగాణ రాష్ట్రము ఇందిరమ్మ రాజ్యములో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వములో మన ప్రజా ప్రభుత్వము పేద ప్రజలకొరకు అందిస్తున్న సంక్షేమ పథకాలు.. మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణము, 500 రూపాయలకే వంట గాస్ సిలిండర్, గృహాజ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు పేద ప్రజలకు ఉచిత కరెంట్, రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ, రైతు భరోసా, పంట కొనుగోలు సన్న వడ్లకు 500 రూపాయల బోనస్, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద పేదవారికి 10 లక్షల రూపాయల వరకు మెరుగైన కార్పొరేట్ వైద్యము, గ్రామాలలో అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు, అర్హులైన వారికీ తెల్ల రేషన్ కార్డుల పంపిణి, రేషన్ కార్డు దారులకు సన్నబియ్యము పంపిణీ, సీఎం రిలీఫ్ ఫండ్, షాదీ ముబారక్ కల్యాణలక్ష్మి, నిరుద్యోగ యువత కోసము జాబ్ క్యాలండర్, 60 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ యువత కొరకు త్వరలో స్వయము ఉపాధి కొరకు రాజీవ్ యువ వికాసము ధ్వారా సబ్సిడీ లోన్స్, రైతులకు రెవిన్యూ పరమైన ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతుల భూ సమస్యలు తొలిగిపోయేలా... భూ భారతి చట్టము తదితర సంక్షేమ పథకాలను ప్రతి గ్రామమంలో ప్రతి గడప గడపకు తిరిగి ప్రజలకు వివరించి చెప్పాలి. అధేవిధముగా గత పాలకుల వైఫల్యాలను తెలియచేస్తూ నాటి ప్రభుత్వ పనితీరును, మన ప్రభుత్వము చేస్తున్న పనితీరును ప్రజలకు వివరించాలి. మన పక్కలనే గొప్పగా ఫ్యూచర్ సిటీ పేరుతో ప్రపంచములోనే గొప్ప నగరంగా తీర్చి దిద్దాలని ప్రభుత్వము మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళికలు రూపొందిస్తున్నారు. తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ ధ్వారా తెలంగాణ చరిత్రలోనే కొత్త అధ్యయము ప్రారంభమవుతుంది. ఇది తెలంగాణ రాష్ట్రము అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్న సమయము తెలంగాణ భవిష్యత్తుకు ఇదీ ఒక మలుపు వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి భూముల ధరలు పెరుగనున్నాయి. మన ప్రభుత్వము చేస్తున్న ఈ అభివృద్ధి ని ప్రజలకు చెప్పాలి. మన నియోజకవర్గములో ఈ రెండు సంవత్సరాల కాలంలో మన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆద్వర్యములో జరుగుతున్నటువంటి ప్రతీ అభివృద్ధి పనులను ప్రజలకు తెలియపరచాలి, అన్ని గ్రామాలలో మన పార్టీ అభ్యర్థులను గెలిపించుకుని మన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి కానుకగా ఇవ్వాలని నేను నాయకులను, కార్యకర్తలను పార్టీ శ్రేణులను కోరుతున్నాను అని తెలిపారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



అక్షర విజేత, పెద్ద శంకరంపేట:
స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో పెద్ద శంకరంపేట మండలంలో వివిధ గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన జుక్కల్, విరోజీ పల్లి, ఉత్తులుర్, సర్పంచ్ అభ్యర్థులు మరియు వారి ప్యానల్ (వార్డు సభ్యుల)కు మీ యొక్క అమూల్యమైన ఓట్ల వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి
అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు



సంవత్సరాలు గడుస్తున్న ఏ ఒక పని చేయలేదు అని ఎన్నికల ముందు అనేక హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసింది అని ఈ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే బాండ్ పేపర్ రాసి ఇచ్చి ప్రజలను మోసం చేశారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సురేష్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సోనియా గాంధీ చొరవతోనే ప్రత్యేక తెలంగాణ ఏర్పడింది

### -కాంగ్రెస్ భవన్ లో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :
కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ 79వ పుట్టినరోజును జిల్లాకేంద్రంలోని కాంగ్రెస్ భవన్ లో నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు విపుల్ గౌడ్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నగేష్ రెడ్డి మాట్లాడుతూ సోనియా గాంధీ చొరవతోనే ప్రత్యేక తెలంగాణ ఏర్పడిందని, వారికి ప్రజలు రుణపడి ఉంటారన్నారు. నగర అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ ప్రధాని అయ్యే అవకాశం ఉన్నప్పటికీ ఆమె మన్మోహన్ సింగ్ ను ఎన్నుకున్నారని, ప్రజా సేవ కోసం జీవితం అంకితం చేశారని పేర్కొన్నారు. ఈసందర్భంగా వారు సోనియా గాంధీకి శుభాకాంక్షలు తెలుపుతూ, ఆమె ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్, నుడా చైర్మన్ కేశ వేణు, పీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్ భూపాల్, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి ,భక్తవత్సలం,జావీద్ అక్రమ్,రత్నాకర్,రామర్తి గోపి,విపుల్ గౌడ్,వేణు రాజ్,రాజా నరేందర్ గౌడ్ ,సేవాదళ్ సంతోష్,యాదగిరి,ఈసా,మఠం రేవతి,అబ్దుల్ ఎజాజ్ ,పోల ఉష,చంద్రకళ,లవంగ ప్రమోద్,సకినాల శివ కుమార్,అంతరెడ్డి విజయ్,పాల్ రెడ్డి,విజయ లక్ష్మీ ,సుజాత,ఆశబి,మాలిక బేగం,రాజేంద్ర ప్రసాద్ ,నరేందర్ గౌడ్ ,విజయ రాణి,స్వప్న,మీనా,షకీల్,ముస్తఫా,ఆదే ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.?

# కాంగ్రెస్ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారాల్లో పాల్గొన్న నందిని





అక్షర విజేత ఎర్రుపాలెం:
స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ అమ్మ ఫౌండేషన్ చైర్మన్,తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క మంగళవారం ఎర్రుపాలెం మండలంలో వివిధ గ్రామాల ప్రచార ర్యాలీలో పాల్గొని ప్రసంగించారు. ఎర్రుపాలెం మండలం పై ఒక ప్రత్యేక శ్రద్ధతో ఉప ముఖ్యమంత్రి పని చేస్తున్నారని, అందులో భాగంగా అధిక నిధులు వెచ్చించి మండలాన్ని సస్యశ్యామలం చేయటానికి కంకణం కట్టుకున్నారని దానికి మీరందరూ ఈ ఎన్నికలలో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై కృషి చేయాలని ఉత్సాహపరితమైన ప్రసంగం చేస్తూ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సొంత పార్టీ అభ్యర్థులు గెలిపించుకుంటే ప్రభుత్వం అందుకు అనుగుణంగా అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని ఆమె పేర్కొన్నారు. గుంటుపల్లి గోపారం, అయ్యవారిగూడెం పలు గ్రామాలలో భారీ ప్రచార ర్యాలీల్లో పాల్గొని యువతకు ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు,మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, అనుమోలు వెంకట కృష్ణారావు,ప్రతాపరెడ్డి, ఐలూరు వెంకటేశ్వర్ రెడ్డి,కాంగ్రెస్ యువకులు, మహిళలు,కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు

# ఇద్దరు బైక్ దొంగల అరెస్ట్

### -5 ద్విచక్రవాహనాలు స్వాధీనం




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ నగరంలో జరుగుతున్న మోటార్ సైకిల్ చోరీలను అరికట్టేందుకు టౌన్ 1 పోలీసులు ప్రత్యేక పహారా పర్యవేక్షణ లో ఇద్దరు దొంగలను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 5 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ హెచ్ ఓ రఘుపతి తెలిపారు. ఎస్ హెచ్ ఓ కథనం ప్రకారం ఇటీవల ఒకటవ టౌన్ ఏరియా లో జరిగిన వరుస బైక్ దొంగతనాల నేపథ్యంలో సీసీ కెమెరా ఫుటేజ్, టెక్నికల్ ఎవిడెన్స్,ఇంటెలిజెన్స్ ఆధారంగా నిందితులను గుర్తించి పట్టుకున్నట్టు తెలిపారు. నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణం రాకాసి పేట్ కు చెందిన అమీర్ ఖాన్, కామారెడ్డి జిల్లా అడ్లూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ హనీఫ్ లను అరెస్టు చేసినట్టు తెలిపారు. వారు ఇచ్చిన సమాచారంతో ఐదు బైక్ దొంగతనాల కేసులకు సంబంధించిన మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇద్దరిని కోర్టులో హాజరు పరుచగా న్యాయమూర్తి రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. నగరంలో దొంగతనాలు, ఇతర నేరాలను అరికట్టేందుకు పహారా, పర్యవేక్షణ, ప్రత్యేక దర్యాప్తు చర్యలు మరింత బలోపేతం చేస్తున్నట్టు ఎస్ హెచ్ ఓ రఘుపతి తెలిపారు. వాహనాలకు పటిష్టమైన లాక్స్ ఉపయోగించాలని, అనుమానాస్పద వ్యక్తుల గమనించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా తెలంగాణ విజయ్ దివస్

### -బి ఆర్ ఎస్ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం

### . . . ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : తెలంగాణ విజయ్ దివస్ కార్యక్రమం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, నగర మాజీ మేయర్ దండు నీతూ కిరణ్, మాజీ జడ్పీ చైర్మన్ దాదన్న గారి విఠల్ రావు లు , నగర అధ్యక్షుడు సిర్పరాజు ఆధ్వర్యంలో ఉదయం నుంచి సంబరాలు నిర్వహించారు. తర్వాత జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన కేసీఆర్ సాధించిన తెలంగాణ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గారు మాట్లాడుతూ 29 నవంబర్ 2009 వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కై టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ కేసీఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో నినాదంతో ఆమరణ నిరాహార దీక్ష కారణం అన్నారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ దీక్షను భగ్నం చేయడానికి అక్రమంగా అరెస్టు చేసిన నిరాహార దీక్షను కొనసాగించారు గుర్తు చేశారు. ఈ ప్రాంత అభివృద్ధికి రాష్ట్ర ఏర్పాటు ఒక్కటే మార్గమని ఏ ఇతర ప్రత్యామ్నాయాలు అవసరం లేదని కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష తో రోజురోజుకు క్షీణిస్తున్న ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ ప్రజల దశాబ్దాల కాలం పోరాటానికి తల వంచి కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ప్రారంభిస్తున్నామని ప్రకటన చేసిందన్నారు. ఈ సందర్భంగా డిసెంబర్ 9న తెలంగాణ విజయ్ దివాస్ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా బారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపు మేరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.



# మోడల్ స్కూల్‌లో స్నేహిత కార్యక్రమం

## ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాహారం తీసుకోవాలి

అక్షర విజేత: చిగురుమామిడి:

చిగురుమామిడి మండలంలోని ముల్కనూర్ మోడల్ స్కూల్‌లో స్నేహిత ఫేస్%-%2 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సంపత్, మహిళా సాధికారిక కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ కవిత, సఖి కౌన్సిలర్ రేణుక హాజరయ్యారు. కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సంపత్ మాట్లాడారు. పిల్లల రక్షణలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఎంత ముఖ్యమో విద్యార్థులకు స్పష్టంగా వివరించారు. ఎవరైనా పిల్లలు ప్రమాదంలో ఉన్నా, వేధింపులకు గురైనా లేదా ఏ ఇబ్బంది వచ్చినా వెంటనే 1098 కి కాల్ చేయాలని,ఆ నెంబర్ 24 గంటలు అందుబాటులో ఉంటుందని చెప్పారు. అలాగే సోషల్ మీడియా వాడకంలో పిల్లలు ఎదుర్కొనే మోసాలు, మభ్యపెట్టే వ్యక్తులు,ఫేక్ అకౌంట్ల గురించి జాగ్రత్తలు సూచించారు.వ్యక్తిగత వివరాలను ఆన్‌లైన్‌లో పంచుకోవద్దని,తెలియని వ్యక్తుల



మేసేజ్‌లు రిప్లై చేయకూడదని విద్యార్థులకు స్పష్టంగా అవగాహన కల్పించారు.అనంతరం జెండర్ స్పెషలిస్ట్ కవిత పోషకాహారం ప్రాముఖ్యత గురించి వివరించారు. రోజూ సరైన ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యం మెరుగవుతుందని, ముఖ్యంగా పెరుగుతున్న వయస్సులో పోషకాహారం తప్పనిసరి తెలిపారు. అలాగే చదువు ప్రాముఖ్యత, అమ్మాయిల%-%అబ్బాయిల సమాన హక్కులు, పాఠశాల హాజరు ప్రాముఖ్యత తదితర అంశాలపై విద్యార్థులతో మాట్లాడారు.తరువాత రేణుక సఖి ఉమెన్ హెల్ప్ లైన్ గురించి వివరించారు. మహిళలు,




బాలికలు ఏ సమస్యలో ఉన్నా 181 మహిళా హెల్ప్ లైన్ ద్వారా వెంటనే సహాయం అందుతుందని తెలిపారు. ఇంట్లో,పాఠశాలలో, సమాజంలో ఎవరికైనా వేధింపులు జరిగినా భయపడకుండా 181 సఖి హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని,అక్కడ చట్టపరమైన సహాయం, కౌన్సిలింగ్ సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్ ఉపాధ్యాయులు, విద్యార్థినిలు,అంగన్వాడీ టీచర్లు,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లాయువజన కాంగ్రెస్ ఇంచార్జ్ గా విక్కీ యాదవ్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ఆదిలాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ గా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి విక్కీ యాదవ్ ను నియమించారు. ఈ మేరకు రాష్ట్ర యువజన కాంగ్రెస్‌అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తనను ఆదిలాబాద్జిల్లా ఇంచార్జ్ గా నియమించిన జాతీయ కార్యదర్శి రాష్ట్ర ఇంచార్జ్ ఖలీద్ కి, రాష్ట్రఅధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు.

# బాధ్యతాయుత పదవుల్లో యువతకు అవకాశం కల్పించాలి

### - సామాజిక కార్యకర్త తాండ బాలకృష్ణ గౌడ్

అక్షర విజేత గజ్వేల్ :



జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ వార్డు సభ్యుల వంటి బాధ్యతాయుతమైన పదవులలో యువతకు అవకాశం కల్పించాలని సామాజిక కార్యకర్త సేవ ఫౌండేషన్ చైర్మన్ తాండ బాలకృష్ణ గౌడ్ అన్నారు. సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామం చెందిన సామాజిక కార్యకర్త సేవ ఫౌండేషన్ చైర్మన్ తాండ బాలకృష్ణ గౌడ్ మాట్లాడుతూ అవినీతిపరులకు అవకాశం ఇవ్వకుండ గ్రామ సమస్యలపై పూర్తి అవగాహన కలిగి వాటిని పరిష్కరించే సామర్థ్యం ఉన్న నిజాయితీ గల నాయకులను ఎన్నుకోవాలని అన్నారు. పాములపర్తి గ్రామంలో ఎవరు గెలిచిన తన స్వంత నిధులతో మొదటి సంతకం రూ.25 లక్షలు మంజూరు చేసి గ్రామము అభివృద్ధికి సహాయపడలని కోరారు.ఇప్పటికే గ్రామ పంచాయతీలకు వచ్చే నిధుల్లోప్రతి ఓటరు తమ సమస్యలను పరిష్కారం చేసుకోవాలి ఓటు హక్కును సద్వి నియోగం చేసుకోవాలని, డబ్బు, మద్యం వంటి ప్రలోభాలకు ప్రభావితం కాకుండా ఓటు అనే శక్తివంతమైన ఆయుధంతో మెరుగైన సమాజాన్ని నిర్మిద్దామని ఆయన పిలుపునిచ్చారు.

# బ్యాటు గుర్తు పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి

### -సర్పంచ్ అభ్యర్థి దుబ్బాసి భవాని బాలకిషన్ కు జననీరాజనం

### -గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి

అక్షర విజేత గజ్వేల్ :

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి దుబ్బాసి భవాని బాలకిషన్ కు మద్దతు తెలుపుతూ భారీ జన సమూహంతో మాజీ ఎంపీపీ పాండు గౌడ్,మండల బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకాల కనకయ్య ముదిరాజ్,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్,సీనియర్ నాయకులు కార్యకర్తలతో కలిసి దుర్గమ్మ గుడి నుండి బారీ ర్యాలీతో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ ఎన్నికల ప్రచారానికి ముఖ్య అతిథిగా హాజరైన గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి.పాములపర్తి గ్రామ ప్రజలు ఒక్కసారిగా భారీగా తరలి రావడంతో జన సముద్రంగా మారిన పాములపర్తి గ్రామం.ఈ సందర్భంగా వంటేరు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ రానున్న ప్రభుత్వం బిఆర్ఎస్ యే అని,అభివృద్ధికి బాటలు వేస్తూ పాములపర్తి గ్రామ ప్రజలు బ్యాటు గుర్తుపై ఓటు వేసి దుబ్బాసి భవాని బాలకిషన్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బేతి



నరేందర్ రెడ్డి,తాండ నరసింహులు గౌడ్ కిష్టయ్యగౌడ్,స్వామి గౌడ్,పోచయ్య గౌడ్,జుట్టు సుధాకర్,శ్రీనివాస్ గౌడ్,రాజేష్ గౌడ్,కుమ్మరి కరుణాకర్,మ్యాకల శ్రీనివాస్,రవి,లక్ష్మణ్,చెక్కల స్వామి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి నా బాధ్యత

### -ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించండి -ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

### -సర్పంచ్ అభ్యర్థి ఇటిక్యాల రాజు టప్ప రాజు

అక్షర విజేత గజ్వేల్:

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల పరిధిలోని చేబర్తి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్న ఇటిక్యాల రాజు (టప్ప రాజు) మంగళవారం నాడు ఉదయం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామస్తులు నాకు ఒక అవకాశం ఇవ్వాలని,నాకు కేటాయించిన ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని అలాగే మా ప్యానల్ వార్డు సభ్యులకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. నాయకుడిగా కాదు సేవకుడుగా మీ ముందుకు వస్తున్నానని,గ్రామం అన్ని రంగాల్లో



అభివృద్ధి చెందడానికి కృషి చేస్తానని,ముఖ్యంగా విద్య వైద్యం ఉపాధి కల్పనపై దృష్టి సారించి,గ్రామాన్ని ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దుతానని,గ్రంథాలయం ఏర్పాటుతోపాటు,సీసీ కెమెరాలు,వైకుంఠ రథం,బతుకమ్మ కుంట వద్ద మరమ్మతులు,గ్రామంలో ఫంక్షన్ హాల్ నిర్మిస్తానని,నాకు మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు. అనంతరం గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మల్లేశం,మాజీ సర్పంచ్ అశోక్,మాజీ ఉప సర్పంచ్ స్వామి లు మాట్లాడుతూ ఇటిక్యాల రాజు (టప్ప రాజు)యువకుడు విద్యావంతుడు,గుణవంతుడు సహనశీలి సేవ తత్పరుడు సర్పంచి అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని,ఎన్నో సంవత్సరాలుగా ఎస్సీ సీటు రాకపోవడం వల్ల సర్పంచ్ గా బరిలో నిలువకపోవడం జరిగిందని,గతంలో బీసీ అభ్యర్థులకు తన వంతు సహాయ సహకారాలు అందించిన టప్ప రాజు ఇప్పుడు ఎస్సీ సీటు వచ్చిన కారణంగా సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడని,పార్టీలకు అతీతంగా కులమతాలకు అతీతంగా టప్ప రాజు ను గెలిపించుకోవాలని గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి ఒక చక్కటి అవకాశం అని,ప్రతి ఒక్కరూ ఉంగరం గుర్తుపై ఈ నెల 11న జరిగే ఎన్నికల్లో పాల్గొని ఓటు వేయాలని కోరారు



# వంద కోట్లు నిధులు తెచ్చానని సమంజసం కాదు

### . . . బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా ధ్వజం

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ నగర అభివృద్ధి కోసం 100 కోట్లు నిధులు తీసుకువచ్చనని చెప్పుకోవడం సమంజసం కాదని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త ధ్వజమెత్తారు. నిజామాబాద్ జిల్లా నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జి జి కాలేజ్ గ్రౌండ్ మీటింగ్ లో నిజామాబాద్ పట్టణ పనుల కోసం 100 కోట్ల నిధులు ప్రకటించారని బిగాల గణేష్ గుప్తా గుర్తు చేశారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరులసమావేశంలో బిగాల మాట్లాడుతూ అనాడు కేసీఆర్ ఇచ్చిన నిధులతో దాదాపు 90 శాతం పనులకు భూమిపూజ చేసామని, ధన్ పాల్ సూర్యనారాయణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ మా హయంలో వచ్చినటువంటి 100 కోట్ల నిధులు తాను తెచ్చానని చెప్పుకోవడం ఏ మాత్రం సమంజసం కాదన్నారు. గడిచిన రెండు సంవత్సరాల కాలంలో సుమారు 100 కోట్లకు పైగా నిధులుతీసుకొచ్చి నగర అభివృద్ధి చేస్తున్నట్లు చేసిన ప్రకటనలను ఖండిస్తున్నట్లు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో మంజూరు చేసిన 100 కోట్ల నిధులతో నగరంలోని 60 డివిజన్లలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని వాటికి పునాదులు వేసి శిలాఫలకాలు ఏర్పాటు చేశామని అప్పటి నిధుల నుండి చేపడుతున్న పనులకు నేను తీసుకు వచ్చానని ఇప్పటి ఎమ్మెల్యే ప్రచారంచేసుకోవడం సబబు కాదని అన్నారు. మా హయాంలో నగరంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టమని ఇప్పటి ఎమ్మెల్యే నూతన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకపోయినా మేము చేసినపనులను కొనసాగించిన సరిపోతుందని అన్నారు. నగరంలో కంటేశ్వర్ నుండి బొర్గం వరకు ఏర్పాటు చేసిన సెంటర్ మీడియాన్ లలోని కనీసం 20% కూడా



స్ట్రీట్లైట్స్ పనిచేయడం లేదని, నాటిన మొక్కలకు నీరు పోసే నాథుడు లేదని, కాలనీలలో స్ట్రీట్ లైట్స్ పని చేయడం లేదని విమర్శించారు. ప్రజల సందర్శన కోసం ఏర్పాటు చేసిన ట్యాంక్ బండ్ (బొడ్డెమ్మ చెరువు)వద్ద ఊడ్చే నాథుడు లేదని, లైట్లు కూడా పని చేయని పరిస్థితి ఉందన్నారు. అభివృద్ధి లో పోటీపడి మా కంటే ఎక్కువ నిధులు తీసుకొచ్చి నిజామాబాద్ ప్రజలకు సేవ చేసే విధంగా పని చేయాలని హితవు పలికారు. మా హయాంలో వచ్చిన నిధులను తానే తీసుకువచ్చినట్లు చేసుకుంటున్నప్రచారాన్ని ఖండించి 100 కోట్లు కేసీఆర్ ప్రకటించినందుకు అనాడు నిర్వహించిన కృతజ్ఞతర్యాలీ ఫోటోలు ప్రదర్శించారు.

# అరవయ్యేళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన త్యాగశీలి సోనియా గాంధీ..... శ్రీహరి రావు.



అక్షరవిజేత మామడ:నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మాజీ డిసిసి అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు మండలం లోని పంచాయతీ ఎన్నికల్లో భాగంగా కొరిటికల్, పొన్కల్ గ్రామాల్లో మంగళవారం రోజు పర్యటించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకుని గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. సోనియాగాంధీ జన్మదినోత్సవాన్ని కార్యకర్తల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీహరి రావు మాట్లాడుతూ దేశం కోసం ఇందిరా గాంధీ నుండి సోనియా గాంధీ కుటుంబసభ్యులు చేసిన త్యాగాలను గుర్తు చేస్తూ తెలంగాణ ఇచ్చిన దేవత సోనియాగాంధీ



అని కొనియాడారు. ఆయనతో పాటు నాయకులు సోమా భీమ్ రెడ్డి, లింగారెడ్డి,మహ్మద్ రఫీ, కాలగిరి గంగారెడ్డి,సయ్యద్ ఆజాం, మనోహర్,సుదర్శన్,శేఖర్,నర్సా డ్డి,లింగన్న,రఫీ,ఇతర నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

# ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ వారిచే శిక్షణా తరగతులు

కావలి,

స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ వారి ఆదేశల మేరకు మంగళవారం రోజున కావలి పురపాలక సంఘం కౌన్సిల్ హాల్ నందు కావలి మున్సిపాలిటీల పరిధిలోని శానిటరీ. అమినిటీ మరియు వెల్ఫేర్ సెక్రటరీలకు ఒకరోజు సామర్థ్యాల పెంపు శిక్షణ కార్యక్రమము స్వచ్ఛఆంధ్ర కార్పొరేషన్ వారు నియమించిన "నాలెడ్జ్ పార్ట్నర్స్ అయిన ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్" వారిచే నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనమునిసిపల్ కమీషనర్ జి. శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఘన వ్యర్థాల నిర్వహణ పురపాలక సంఘం నందు ఎంతో కీలకమైనదని, వీటి గురించి క్షుణ్ణంగా తెలుసుకుని ఆచరిస్తే చెత్త నుండి సంపద పొందవచ్చునని,ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు నిబద్ధతతో అభ్యసించాలని కోరారు. మరియు స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛకావలి గా తీర్చిదిద్దాలంటే, అందరూ చెత్తను వేరుచేసి మున్సిపల్ సిబ్బంది వారు వచ్చినప్పుడు వారికి అందించాలని స్వచ్ఛత విషయంలో అందరూ బాధ్యత వహిస్తే స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ కావలి గా తీర్చిదిద్దవచ్చు అని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంసందర్భంగా ఘన వ్యర్థాల నిర్వహణ తడి పొడి హానికర ప్లాస్టిక్ వేస్ట్ మరియు ఈ వేస్ట్ నిర్వహణ గురించి విరివిగా అవగాహన కల్పించి, వార్డులో ఏ విధంగా నిర్వహించాలి అనే అంశాల పై శిక్షణ ఇవ్వడం జరిగినది. యం.యస్.డబ్ల్యూ బల్క్ వేస్ట్ జనరేటర్స్ వేస్ట్ ప్రాసెసింగ్ టెక్నాలజీ, యం.యస్.డబ్ల్యూ రూల్స్ 2016 తదితర విషయాల పైన శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ నుండి రిసోర్స్ పర్సన్స్ గా శ్రీమతి. ఆర్. రమాదేవి. వై. జయ ,మధురిమ , మరియు వి. తిరుపతిరావులు ఇందులో పాల్గొని శిక్షణ ఇవ్వటం జరిగింది. పురపాలక ప్రజలలొ మార్పు రావాలంటే ముందుగా మన ప్రవర్తనలో మార్పు రావాలని కమీషనర్ తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ సిబ్బంది,మరియు ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ సిబ్బందిపాల్గొన్నారు.



# నన్ను ఆశీర్వదించండి గ్రామ అభివృద్ధి నా బాధ్యత

## -ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించండి -బిజెపి సర్పంచ్ అభ్యర్థి తాడెం సత్యలక్ష్మి గణేష్

## ప్రచారంలో పాల్గొన్న సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షుడు బైరి శంకర్





అక్షర విజేత గజ్వేల్ :
సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల పరిధిలోని పాములపర్తి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్న బిజెపి సర్పంచ్ అభ్యర్థి తాడెం సత్యలక్ష్మి గణేష్ మంగళవారం రోజు భారీ ర్యాలీతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.బిజెపి అభ్యర్థి మద్దతుగా సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షులు బైరి శంకర్,సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ సంగప్ప,రాష్ట్ర నాయకులు ఎల్లు రాంరెడ్డి,గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గడిపల్లి భాస్కర్,మనోహర్ యాదవ్ మర్కూక్ మండల అధ్యక్షుడు సాయిరెడ్డి రాంరెడ్డి సీనియర్ నాయకులు కార్యకర్తలతో కలిసి భారీగా తరలిన గజ్వేల్ నియోజకవర్గ బిజెపి నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రకారం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ మాట్లాడుతూ పాములపర్తి గ్రామస్తులు బిజెపి అభ్యర్థి తాడెం సత్యలక్ష్మి గణేష్ కు ఒక్క అవకాశం ఇవ్వాలని,వారికి కేటాయించిన ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని అలాగే మా ప్యానల్ వార్డు సభ్యులకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు.గ్రామపంచాయతీ అభ్యర్థి బిజెపి అభ్యర్థి గెలుపొందితే ఎంపీ నిధులనుండి 25 లక్షల రూపాయలు అభివృద్ధి పనులకు గాను కేటాయించి అభివృద్ధి పనులు గెలుపొందిన వెంటనే ప్రారంభించి నాయకుడిగా కాదు సేవకుడుగా మీ ముందుకు వచ్చి పనిచేస్తాడని తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి తడం సత్యలక్ష్మి గణేష్ మాట్లాడుతూ గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి కృషి చేస్తానని,ముఖ్యంగా విద్య వైద్యం ఉపాధి కల్పనపై దృష్టి సారించి,గ్రామాన్ని ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దుతానని,గ్రంథాలయం ఏర్పాటుతోపాటు,సీసీ కెమెరాలతో భద్రత,డ్రైనేజీ నీటి సమస్యలు తీరుస్తానని తెలిపారు.నాకు మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుపై వేసి నన్ను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షుడు తాడూరి మహేష్ గౌడ్,బిజెపి నాయకులు స్వామి గౌడ్, ఉప్పరి నరేష్,మురళి,రాజు,సురేందర్,బాలకిషన్,స్వామి,నితిన్,బిజెపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరుగాలి

## - బోధన్ డివిజన్ అధికారులతో సిపీ సాయి చైతన్య

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : మొదటి విడతగా ఈ నెల 11 న జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలలో ప్రజలు శాంతియుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించే విధంగా ఏర్పాటుచేయాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయిచైతన్య అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు మొదటి విడత నిర్వహణలో భాగంగాబోధన్ డివిజన్ పోలీస్ అధికారులతో బోధన్ సర్కిల్ కార్యాలయంలో మంగళవారం పోలీస్కమిషనర్ సాయి చైతన్య సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని తూ.చా తప్పకుండా పాటించాలనితెలియజేశారు. ప్రధానంగా బోధన్ డివిజన్ పరిధిలో గల సమస్యాత్మకమైన మరియుఅతి సమస్యత్మక మైనటువంటి పోలింగ్ స్టేషన్ గురించి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలనిసూచించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైనబందోబస్తు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేయడం జరిగింది.ప్రతి పోలింగ్ కేంద్రానికి నిర్దిష్ట దూరంలో మార్కింగ్ చేయించి , ప్రచారం , గుర్తులనుప్రదర్శించడం నివారించాలని అన్నారు. అవసరాన్ని బట్టి స్ట్రైకింగ్ ఫోర్స్ సేవలనువినియోగించుకొని గుంపులను చెదరగొట్టాలని అన్నారు. ఎన్నికలను ప్రభావితం చేసే డబ్బు, మద్యం, మరే ఇతరములుఅక్రమ రవాణా జరగడానికి వీలు లేకుండా అంతర్ రాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ లుపకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. విలేజ్ పోలీసు అధికారులు ఆయా గ్రామలపై నిఘాఉంచి, ముందస్తు సమాచారాన్ని సేకరించి, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకుకృషి



చేయాలని అధికారులకు తెలియజేసారు. ఈ సమీక్షలో బోధన్ ఏ.సి.పి శ్రీనివాస్, బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు, బోధన్ ఎస్ హెచ్ ఓ వెంకట్ నారాయణ, నిజామాబాద్ నార్త్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి . శ్రీనివాస్,రుద్రూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ, బోధన్ రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి , ఎడపల్లి ఎస్సైరమ, రెంజల్ ఎస్సై చంద్రమోహన్,కోటగిరి ఎస్సై సునీల్, వర్ని ఎస్సైఎస్.రాజు, రుద్రూర్ ఎస్సై సాయన్న తదితరులు పాల్గొన్నారు.

# మీ సేవకురాలిగా పనిచేస్తా

## 12వ వార్డు అభ్యర్థి బరిలో చెక్కల వరలక్ష్మి -12వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా

## గౌను గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి

అక్షర విజేత గజ్వేల్:
సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామ 12వ వార్డు అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెక్కల వరలక్ష్మి వారి కుమారుడు స్వామి,సర్పంచ్ అభ్యర్థి దుబ్బాసి భవాని బాలకిషన్ నాయకులు కార్యకర్తలతో కలిసి మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా చెక్కల స్వామి మాట్లాడుతూ పాములపర్తి గ్రామ 12వ వార్డు ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించాలని గౌను గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తారని కోరుకుంటూ అదేవిధంగా సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దుబ్బాసి భవాని బాలకిషన్ కు గ్రామస్తులు అందరూ బ్యాటు గుర్తుకు ఓటు వేసి అఖండ విజయం అందించాలని అభ్యర్థించారు.గ్రామ అభివృద్ధి మా ధ్యేయం అని,ప్రజా సమస్యలు తీర్చి ప్రజలకు



ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పాండు గౌడ్,మ్యాకాల కనకయ్య ముదిరాజ్,చెక్కల రాములు,పిట్ల మహేష్, చిన్నబోయిన లక్ష్మణ్,చెక్కల చంద్రశేఖర్,ఆంజనేయులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరులో రైల్వే ఆసుపత్రి ఏర్పాటు పై కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సానుకూల స్పందన

కావలి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్ మరియు నెల్లూరు లోక సభ సభ్యులు ,వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి న్యూఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ని ప్రత్యక్షంగా కలిసి, నెల్లూరు జిల్లా ప్రధాన కార్యాలయంలో పూర్తిస్థాయి రైల్వే ఆసుపత్రి ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మంత్రి ప్రతిపాదనను సానుకూలంగా అంగీకరించినట్లు వెల్లడించారు.
నెల్లూరు రైల్వే స్టేషన్ రోజుకు 22,000 మందికి పైగా ప్రయాణీకులను,110 రైళ్లను నిర్వహిస్తున్న,ఇప్పటికే స్టేషన్ అభివృద్ధికి ?102 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. అయినప్పటికీ, ఇంత పెద్ద జిల్లాకేంద్రంలో ఇప్పటికీ రైల్వే ఆసుపత్రి లేకపోవడం ఉద్యోగులు, పింఛన్‌దారులు, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడేలా చేస్తోంది.నెల్లూరులో 500 మంది రైల్వే ఉద్యోగులు,850 మంది పింఛన్‌దారులు ఉండగా, నెల్లూరులో వెంటనే పూర్తి స్థాయి రైల్వే ఆసుపత్రిని ఏర్పాటు చేయాల్సిన అవసరం అత్యవసరం అని ఇద్దరు ఎంపీలు మంత్రి కి వివరించారు.ఈ విజ్ఞప్తిని మంత్రి అశ్విని వైష్ణవ్ ఎంతో సానుకూలంగా తీసుకొని, నెల్లూరులో రైల్వే ఆసుపత్రి ఏర్పాటు ప్రతిపాదనను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బీద మస్తాన్ రావు యాదవ్ మాట్లాడుతూ,"రైల్వే ఉద్యోగులు, పింఛన్‌దారులు తమ జీవితమంతా రైల్వే సేవకు అంకితం చేశారు.ఇప్పుడు వారికి అవసరమైన సమయంలో సమీపంలోనే వైద్య సదుపాయం అందుబాటులో ఉండాలి. నెల్లూరులో రైల్వే ఆసుపత్రి ఏర్పాటుకు కేంద్ర మంత్రి అంగీకరించడంచాలా సంతోషముఅన్నారు.




# ఔషధ తనిఖీ అధికారి,నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

కావలి,
.కావలి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఔషధ తనిఖీ అధికారి (Drug Inspector) కార్యాలయంను మంగళవారం ఘనంగా ప్రారంభించారు.కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రజలకు అంకితం చేశారు.ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసినఎమ్మెల్యే కి ఔషధ నియంత్రణ పరిపాలన అధికారులు,స్థానిక నాయకులు,వార్డు ప్రతినిధులు,పార్టీ కార్యకర్తలుఘన స్వాగతం పండగ వాతావరణంలో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగాఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూకావలి ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు చేరేందుకు, నకిలీ మందుల నియంత్రణకు, ఫార్మసీలపై పర్యవేక్షణ మరింత బలపడేందుకు ఈ కార్యాలయం పెద్ద సహాయం చేస్తుంది. ప్రజల ఆరోగ్య భద్రత మా ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యం" అని అన్నారు.



అధికారులు మాట్లాడుతూలికొత్త కార్యాలయం ద్వారా ఔషధాల నాణ్యత నియంత్రణ, ఫార్మసీల తనిఖీలు, లైసెన్సులు, ఫిర్యాదుల పరిష్కారం వేగంగా జరుగుతాయని తెలిపారు.కావలిలో ఆరోగ్య పరిపాలనకు కొత్త దిక్సూచిగా నిలిచే ఈ కార్యాలయ ప్రారంభోత్సవం ప్రజల్లో హర్షం వ్యక్తం చేసింది అని తెలిపారు

# లింగాకర్షక బుట్టల ఏర్పాటుతో పత్తిలో గులాబీ రంగు పురుగు నివారణ

గుడ్లూరు,
ఐ సి ఎ ఆర్, నిర్కా- కెవికె కందుకూరు సస్య రక్షణ విభాగం శాస్త్రవేత్త వెంకటేష్ ప్రథమ శ్రేణి ప్రదర్శనలో బాగంగా గుడ్లూరు మండలం దారకానిపాడులో పత్తిలో గులాబీ రంగు పురుగు నిఘాకు మరియు నివారించుకొనుటకు పంట విత్తిన 45 రోజులకు లింగాకర్షక బుట్టలు పెట్టుకోవాలని చెప్పారు. దానితో పాటుగా క్వినాల్ ఫాస్ 2.5 మి.లీ. లేదా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లేదా ప్రోపి నోపస్ 2 మి.లీ. ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. పంట ఆఖరి దశలో ఒకటి లేదా రెండు సార్లు మాత్రమే సింథటిక్ పైరిత్రాయిడ్ మందులైన సైపర్ మిత్రిన్ 1 మి.లీ. లేదా లామ్డాసై హెలో థ్రిన్ 1 మి.లీ. ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. జింకు లోపం నివారించుటకు జింకు సల్ఫేటు 2 గ్రాములు లీటరు నీటికి పిచికారీ చేసుకోవాలన్నారు. మెగ్నీషియం లోప నివారణకు మెగ్నీషియం సల్ఫేటు లీటరు నీటికి 10 గ్రాములు 7 నుండి 10 రోజుల వ్యవధిలో పైరు వేసిన 45 మరియు 75 రోజుల తరువాత రెండు సార్లు పిచికారీ చేసుకోవాలన్నారు. బోరాన్ లోపం నివారణకు పైరు వేసిన 60 మరియు 90 రోజుల తరువాత లీటరు నీటికి 1 నుండి 1.5 గ్రాములు బోరాక్స్ వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి రవికుమార్ , హార్టి కల్చర్ శాస్త్రవేత మయాంక్, గ్రామ వ్యవసాయ సహాయకులు రమణయ్య మరియు రైతులు పాల్గొన్నారు.



# అమెరికాలో లోకేష్ ని కలిసిన ఎంఎల్ ఏ ఇంటూరి కుమారుడు సందీప్

కందుకూరు,
రాష్ట్రానికి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రస్తుతం అమెరికాలోని డల్లాస్ లో పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్కడే ఉంటున్న కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చిన్నకుమారుడు సందీప్, లోకేష్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. Hai sir, Heartly Welcome అంటూ లోకేష్ బాబును కలిసి స్వాగతం పలికారు. ఎలా ఉన్నావు, ఏం చదువుతున్నావు అని వివరాలు తెలుసుకున్న లోకేష్ , యువత రాజకీయాల్లోకి రావాలని, మీ నాన్న లాగే ప్రజలకు సేవ చేయాలని సందీప్ తో సరదాగా మాట్లాడారు. చక్కగా చదువుకొని, మంచి భవిష్యత్తు పొందాలని సందీప్ కు బెస్ట్ ఆఫ్ లక్ చెప్పారు.



# గంజాయి అమ్మిన, సేవించిన కఠిన చర్యలు..

## -సిఐ అల్లు వెంకటేశ్వర్లు.

కడియం
గంజాయి అమ్మిన సేవించిన కఠిన చర్యలు తప్పవని సిఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. మండల కేంద్రం కడియం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ వెంకటేశ్వరరావు మంగళవారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ గంజాయి అరికట్టడానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసింది అన్నారు. గంజాయి అరికట్టడానికి గ్రామాలలో ప్రత్యేక టీములు పర్యవేక్షిస్తున్నాయన్నారు. అలాగే పోలీసు వ్యవస్థ ప్రత్యేక దృష్టి సారించి గ్రామాల్లో గంజాయి రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే గత కొద్ది కాలం క్రితం 250 కేజీల పైబడి గంజాయి పట్టుకోవడం జరిగిందన్నారు. అంతేకాకుండా సంవత్సరకాలంలో రెండు కేసులు గంజాయి కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎవరైనా గంజాయి వాడిన, విక్రయించినట్లు తెలిసిన 1972 కి కాల్ చేసి వివరాలు అందించవచ్చునన్నారు. సమాచారం తెలిపిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు. గ్రామాలలో అనుమానంగా ఎవరైనా సంచరించిన యెడల వారి వివరాలను తమ దృష్టికి తీసుకురావాలని సీఐ కోరారు.



# మహిళల ఆశాజ్యోతి సోనియగాంధీ

**-నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ.**

చిలకలూరిపేట, డిసెంబర్ 9 రాణి రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయి, సుల్తానా రజియా, సరోజినీ నాయుడు, ఇందిరా గాంధీ ల కోవలో దేశ ప్రజల హృదయాలలో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించి కోట్లాదిమంది పేద ప్రజలతో అమ్మా అని పిలిపించుకున్న ఆదర్శ మహిళా సోనియా గాంధీ అని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ అన్నారు. ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు, పార్లమెంటు సభ్యురాలు సోనియా గాంధీ 79వ జన్మదినం చిలకలూరిపేటలో కళాశాల విద్యార్థినుల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సోనియాగాంధీ జన్మదిన కేకును కాలేజీ విద్యార్థినులతో కలిసి మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ కరీమున్ కట్ చేసి విద్యార్థినులకు తినిపించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినులకు ప్రయోజనకరమైన వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించే పుస్తకాలను పంపిణీ చేశారు. రాష్ట్ర బాలల రచయిత డాక్టర్ దార్ల బుజ్జిబాబు రచించిన పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ మహిళలు ఏ అంశంలోనూ పురుషులకు తీసిపోరని అన్ని రంగాలలో పురుషుల కన్నా మిన్నగా రాణిస్తూ దేశ కీర్తి ప్రతిష్టలు ప్రపంచపు అంచులకు చేరుస్తున్నారని మహిళా శక్తిని కొనియాడారు. ప్రతి విద్యార్థిని కష్టపడి చదివి గురువులు నిర్దేశించిన మార్గనిర్దేశంలో ప్రణాళిక బద్ధంగా కృషి చేయడం ద్వారా తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు తాము విద్యను అభ్యసించిన కళాశాలకు తమ జన్మభూమికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ నస్రుద్దీన్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షేక్ కరిమున్, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు జాస్తి నాగ ఆంజనేయులు, నాదెండ్ల మండల



కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ బాజీ, ఎడ్లపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, సాగి నరసింహారావు జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంటూరి భవాని వెంకటేష్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు కారుచోల స్వప్న కుమార్ షేక్ సుభాని,శానం అరుణ్ కుమార్ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పిచ్చయ్య చారి, మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శి షేక్ పోతవరం మహమ్మద్ గౌస్ భారత జాతీయ విద్యార్థి సంఘం నాయకులు షేక్ జానీ, మంచా పరిమల్, మురుగుల రవి కుమార్, బీసీ నాయకులు నాంపల్లి శ్రీనివాసరావు మంగళగిరి శ్రీనివాసరావు అన్నలదాసు డేవిడ్ కే శ్రీనివాసరావు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు విద్యార్థినులు పాల్గొన్నారు.

# ప్రజల సమగ్ర ఆరోగ్య రక్షణకోసమే 'సంజీవని' : ప్రత్తిపాటి

**-30 మంది లబ్ధిదారులకు రూ.16లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ నగదు చెక్కులు అందించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.**

చిలకలూరిపేట, డిసెంబర్ 9
ప్రజలెవరూ తమ ఆరోగ్య సమస్యలపై అధైర్యపడవద్దని, వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడే ప్రతి ఒక్కరికీ మెరుగైన, నాణ్యమైన వైద్యసేవల్ని కూటమిప్రభుత్వం ఉచితంగానే అందించబోతోందని, రాష్ట్ర ప్రజల సమగ్ర ఆరోగ్య రక్షణే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి సమస్యల తాలూకా అర్జీలు స్వీకరించిన అనంతరం, లబ్ధిదారులకు సీఎం.ఆర్.ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) నగదు చెక్కుల్ని పంపిణీ చేసి, వారి కుటుంబపరిస్థితులు..అనారోగ్య సమస్యల గురించి తెలుసుకున్నారు. 30 మంది లబ్ధిదారులకు రూ.16లక్షల విలువైన చెక్కుల్ని అందించిన అనంతరం ప్రత్తిపాటి మాట్లాడారు. సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు అందించిన అనంతరం.. తనను కలిసేందుకు వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ప్రత్తిపాటి..వారి విజ్ఞప్తులు పరిశీలించి, సమస్యల్ని అధికారులకు తెలియచేశారు. వారంలో సమస్యలు పరిష్కారం కావాలని, అర్జీదారులతో నేరుగా తానే మాట్లాడతానని ప్రత్తిపాటి అధికారులకు స్పష్టం చేశారు. రోడ్లు..డ్రైనేజ్ లనిర్మాణం.. పింఛన్లకు సంబంధించిన అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ప్రత్తిపాటి యంత్రాంగానికి సూచించారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, జనసేన



ఇంచార్జి తోట రాజారమేష్, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు తేళ్ల సుబ్బారావు, అంబటి సోంబాబు , కోడె హనుమంతరావు , మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తా.

సదాశివపేట, డిసెంబర్ 9
నంది కంది గ్రామంలో గ్రామ సర్పంచ్ అభ్యర్థి ముదిగొండ పద్మ , ముదిగొండ రాఘవేందర్ మంగళవారం నాడు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచుగా తనను గెలిపియాలని



తాను గ్రామాన్ని మరింత అభివృద్ధి పయన దశలోకి నడిపిస్తానని, పనిచేసే మనిషికి మద్దతు ఇవ్వాలని, నంది కంది గ్రామాన్ని ఆదర్శ గ్రామాన వైపు తీసుకెళ్తానని తెలిపారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు భారీ ఎత్తున బోనాలతో ఊరేగింపుగా , యువకులు నృత్యాలతో ర్యాలీలో పాల్గొన్నారు.

# గ్రామంలోనే ఉండి ప్రజలకు సేవ చేస్తా.





సదాశివపేట, డిసెంబర్ 9
సదాశివపేట మండలంలోని కోనాపూర్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి అనిల్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ రెడ్డి మాట్లాడుతూ సర్పంచుగా తనకు ఒక అవకాశం ఇవ్వాలని, నేను కోనాపూర్ గ్రామంలోనే ఉంటానని ఏ టైం లో వచ్చిన కూడా ప్రజాసేవకు అందుబాటులో ఉంటానని ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను వేడుకోవడం జరిగింది.

# గ్రామాభివృద్ధి కోసమై పోరాడుతా.

సదాశివపేట, డిసెంబర్ 9
సదాశివపేట మండలంలోని ముబారక్ పూర్ ఏ గ్రామంలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి మ్యాథరి సత్యమ్మ ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మ్యాథరి రవి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు పథకాలు ఉచిత బస్సు ,సన్న బియ్యం ,ఇందిరమ్మ ఇల్లు పథకాలను నెరవేరుస్తూ ప్రజా సంక్షేమం కోసమే నెరవేర్చిందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థికి మీ విలువైన ఓటును ఉపయోగపడాలన్న గ్రామం అభివృద్ధి చెందాలన్నా కాంగ్రెస్ ద్వారానే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ల అభ్యర్థులు బంగారు కృష్ణ , మ్యాతరి రాబిన్, డప్పు రోజా వెంకటేశం, ముచ్చర్ల అపర్ణ, మన్నె గోపాల్, మన్య సుమలత, ముచ్చర్ల తారమ్మ కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు.





# జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు..

జుక్కల్, డిసెంబర్ 9 ( కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని మహ్మదాబాద్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు..
బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్,నాగనాథ్ పటేల్, మాజీ సర్పంచ్ రాజాగౌడ్,
మాజీ సర్పంచ్ బాలమణి, మాజీ ఎంపీటీసీ నందేవ్, ప్రముఖ నాయకుడు రాములు సార్ అలాగే వారి అనుచరులు, గ్రామ స్థాయి పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ..మహ్మదాబాద్ గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, గ్రామ ప్రజల సంక్షేమం కోసం కలిసి పనిచేస్తామని తెలిపారు..బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు చేరుతుండటం ప్రభుత్వ పనితీరు, విశ్వాసానికి నిదర్శనం అని అన్నారు..మహ్మదాబాద్ గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తాం అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. పార్టీ మండల అధ్యక్షులు రమేష్ దేశాయ్, సాయగౌడ్ ,యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సతీష్ పటేల్ మరియు పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు

# అన్నా క్యాంటీన్ల నిర్వహణకు రూ.లక్ష విరాళమిచ్చిన చెంచు పున్నయ్య : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, డిసెంబర్ 9
పేదల కడుపు నింపుతున్న అన్నాక్యాంటీన్ల నిర్వహణకు దాతలు తమవంతు చేయూత అందించడం.. ప్రభుత్వ సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకోవడం కూడా గొప్ప ప్రజాసేవే అని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణ వాస్తవ్యులు, మాజీ మున్సిపల్ కమిషనర్ బొగ్గవరపు చెంచు పున్నయ్య తన సతీమణి బొగ్గవరపు రామ తులశమ్మ జ్ఞాపకార్థం అన్నాక్యాంటీన్ల నిర్వహణకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించినట్టు ప్రత్తిపాటి చెప్పారు. చెంచు పున్నయ్య ఇచ్చిన నగదు చెక్కును సోమవారం



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి స్వయంగా అందజేసి, దాత సేవా గుణం గురించి తెలియచేయడం జరిగిందన్నారు. చెంచు పున్నయ్య గతంలో కూడా పలు సేవాకార్యక్రమాలు నిర్వహించారని, రాజకీయాలకు దూరమ య్యాక కూడా ప్రజలకు మంచి చేస్తున్న ఆయన సద్గుణాన్ని నియోజకవర్గ ప్రజలు గుర్తించాలని ప్రత్తిపాటి ఈ సందర్భంగా సూచించారు.

# నర్మెట్ట గ్రామంలో జోరుగా బిజెపి ప్రచారం

జనగామ, డిసెంబర్ 9 :
జనగామ జిల్లాలో నర్మెట గ్రామాభివృద్ధి నా లక్ష్యం అని మండల బీజేపీ సర్పంచ్ అభ్యర్థి నాగరాజు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలో ప్రజలతో ఆయన మాట్లాడుతూ నర్మెట గ్రామ సర్పంచ్ గా



ఉంగరం గుర్తుకు అత్యధిక ఓట్లు వేసి గెలుపించగలరు అని కోరారు. గ్రామంలో నెలకొన్న బస్టాండ్, మహిళలకు మూత్రశాలలు సమస్యలను పరిష్కరిస్తానని, అదర్శ గ్రామంగా జిల్లాలో మొదటిగా ఉండేట్లు చూస్తానని అన్నారు. వృద్ధుల కోసం, యువతకోసం, మహిళల కోసం ప్రత్యేక కార్యాచరణ చేస్తానని అన్నారు.

# ప్రశాంతి వృద్ధాశ్రమంలో ఏపీయూడబ్ల్యూజే సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం

చిలకలూరిపేట, డిసెంబర్ 9 ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు కుటుంబ సభ్యులు పట్టణంలోని ప్రశాంతి వృద్ధాశ్రమంలో ఒక ముఖ్యమైన సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. కుటుంబ సభ్యులలో ఒకరు తమ అమ్మమ్మ జ్ఞాపకార్థంగా వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి షేక్ మస్తాన్ వలి హాజరై మాట్లాడుతూ వృద్ధుల పట్ల ప్రేమ జీవితంలో విలువైన అనుభవాలను, ఆశీర్వాదాలను అందించే వృద్ధులకు సేవ



చేయడం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన ఉద్ఘాటించారు.కేవలం వృత్తి పరమైన బాధ్యతలతో పాటు, ఏపీయూడబ్ల్యూజే కుటుంబ సభ్యులు ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయం అని కొనియాడారు. తమ అమ్మమ్మ జ్ఞాపకార్థం ఒక మంచి కార్యక్రమం ద్వారా ఇతరుల ఆకలి తీర్చడానికి కృషి చేసిన కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే పల్నాడు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ అడపా అశోక్ కుమార్, సెక్రటరీ షేక్ దరియావలి గూడూరు సుబ్బు, కొచ్చర్ల చందు, పెనుమల మనోహర్, నరసింహల శ్రీకాంత్ ,సభ్యులు వృద్ధాశ్రమం నిర్వాహకులు మరియు పలువురు పాల్గొన్నారు.

# నిబంధనల పేరిట రైతుల్ని నష్టపరిస్తే ఎలా..? : ప్రత్తిపాటి

**సీసీఐ కొనుగోలు కేంద్రాన్నితనిఖీ చేసి, రైతులతో మాట్లాడిన మాజీమంత్రి ప్రత్తిపాటి.**

చిలకలూరిపేట, డిసెంబర్ 9
సీసీఐ కొనుగోళ్లపై పత్తి రైతులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, ఎంతో కష్టపడి పత్తిని తీసుకొస్తే నిబంధనల పేరిట వెనక్కి పంపడం న్యాయం కాదని, నాణ్యత తక్కువ ఉన్న పత్తికి కూగా తగిన ధర నిర్ణయించి కొనుగోలు జరిపి రైతులకు న్యాయం చేయాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సీసీఐ, మార్కెటింగ్ అధికారులకు సూచించారు.నాదెండ్ల మండలం గణపవరంలోని వెంకటకృష్ణ ఎంటర్ ప్రైజెస్ లో ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రత్తిపాటి తనిఖీచేశారు. రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్న ప్రత్తిపాటి.. అనంతరం సీసీఐ, వ్యవసాయ



అధికారులతో మాట్లాడారు. రైతులకు న్యాయం జరిగేలా చూడాలని, పట్టువిడుపులతో వ్యవహరించి వారిని ఆదుకోవాలని ప్రత్తిపాటి సీసీఐ అధికారుల్ని కోరారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని తనిఖీచేసిన ప్రత్తిపాటి వెంట టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తేళ్ల సుబ్బారావు, సొసైటీ చైర్మన్ నల్లమోతు హరిబాబు, రైతు అధ్యక్షులు అంబటి సోంబాబు, గుర్రం నాగపూర్ణ చంద్రరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, సిసిఐ అధికారులు, మార్కెటింగ్ అధికారులు కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నన్ను గెలిపించండి అభివృద్ధి ఎలా ఉంటుందో చూపిస్తా.

సదాశివపేట, డిసెంబర్ 9
సదాశివపేట మండలం లోని కోల్కూర్ గ్రామంలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి సరితారాణి ధనరాజ్ ను ఉంగరం గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని మద్దతుగా భారీ ర్యాలీ నిర్వహించిన గ్రామస్తులు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో సరితరాణి ధనరాజ్ మాట్లాడుతూ కోల్కూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీరుస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. ఒక్కసారి సర్పంచ్ గా గెలిపించి అవకాశం ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం సహకారంతో జగ్గారెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి అంటే ఎలా ఉంటదో చేసి చూపిస్తాను అని అన్నారు, ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ వద్ద గ్రామస్తులకు గ్రామ అభివృద్ధి పథకాల మేనిఫెస్టో ను ప్రజలకు వినిపించారు.
ప్రచార కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళలు యువకులు పాల్గొన్నారు.



## సర్పంచ్ గా గెలిపించండి.. గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

### -బోయిని స్వరూప రాణి



టేక్మాల్, డిసెంబర్ 09

మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని కాద్లూర్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిస్వరూప రాణి ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు.ఈ సందర్భంగా స్వరూప రాణి మాట్లాడుతూ..గ్రామ ప్రజలు తనను ఆశీర్వదించి,కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ప్రభుత్వం కేటాయించిన గుర్తుకు ప్రజలు ఓటు వేసి గెలిపిస్తే మండలంలో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని వారు తెలిపారు.మంగళవారం గ్రామంలో గడప గడపకు తిరుగుతూ అధికారులు తనకు కేటాయించిన గుర్తును చూపిస్తూ ప్రజల ఓటును అభ్యర్థించారు. అదేవిదంగా గ్రామంలో డ్రైనేజీలు, వీధి లైట్లు, విద్య,వైద్యం పై ప్రత్యేక దృష్టి పెడతానని పేర్కొన్నారు.. బడుగు, బలహీన వర్గాల ప్రజలను ఆదుకుంటానని హామీఇచ్చారు..ప్రజలకు ఏ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందకపోయినా ప్రభుత్వం, మంత్రి దామోదర్ రాజానర్సింహ దృష్టికి తీసుకుపోయి వెంటనే పరిష్కరిస్తానని తెలిపారు. తనను ప్రజలు ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా స్వరూప రాణి కోరారు.

# సర్పంచ్ గా గెలిపించండి.. గ్రామాన్ని అభివృద్ధి చేస్తా..

### -లతాశ్రీనివాస్ రెడ్డి



టేక్మాల్, డిసెంబర్ 09

మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని ధనురా గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి లత శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..గ్రామ ప్రజలు తన భార్యను ఆశీర్వదించి,కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ప్రభుత్వం కేటాయించి గుర్తుకు ప్రజలు ఓటు వేసి గెలిపిస్తే మండలంలో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని వారు తెలిపారు.మంగళవారం ఆయన గ్రామంలో గడప గడపకు తిరుగుతూ అధికారులు తనకు కేటాయించిన గుర్తును చూపిస్తూ ప్రజల ఓటును అభ్యర్థించారు. అదేవిదంగా గ్రామంలో డ్రైనేజీలు, వీధి లైట్లు, విద్య,వైద్యం పై ప్రత్యేక దృష్టి పెడతానని పేర్కొన్నారు. గ్రామంలో శాంతి భద్రతలను కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలను ఆదుకుంటానని హామీఇచ్చారు..ప్రజలకు ఏ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందకపోయినా ప్రభుత్వం, మంత్రి దామోదర్ రాజానర్సింహ దృష్టికి తీసుకుపోయి వెంటనే పరిష్కరిస్తానని తెలిపారు. తనను ప్రజలు ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు:

### - పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు, డిసెంబర్ 09,(

రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూపొందించిన నూతన గ్రంథాలయాన్ని మంగళవారం ఉదయం పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని, పుస్తక పఠనం అలవాటు జీవితంలో విజయాలు సాధించేందుకు ఎంతో



తోడ్పడుతుందని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచి పుస్తకాల పఠనాన్ని అలవాటు చేసుకోవాలని, వినూత్న ఆలోచనలతో భవిష్యత్తు నిర్మించుకోవాలని సూచించారు. ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు గ్రంథపఠనం ఎంతో దోహదం చేస్తుందని మహిపాల్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, పరమేష్ యాదవ్, ఐలేష్, కుమార్ గౌడ్, ప్రమోద్ గౌడ్, ఎంఈఓ రాథోడ్ తదితర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## క్యాసారం గ్రామంలో బీఆర్ఎస్ నేతల పర్యటన, ప్రచారానికి ప్రజాదరణ

పటాన్చెరు, డిసెంబర్ 9

పటాన్చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ ఆదర్శ్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ జడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్యతో కలిసి క్యాసారం గ్రామంలో పర్యటించారు. బీఆర్ఎస్ అభ్యర్థి కైలా అనిత ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా గ్రామంలో సమావేశం నిర్వహించిన అనంతరం విస్తృతంగా ప్రజాభిమాన యాత్ర చేపట్టారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామానికి చేరిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. గ్రామాభివృద్ధి కోసం రాబోయే ఎన్నికల్లో కైలా అనిత ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని నాయకులు గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ఉమేష్, రవీందర్ రెడ్డి, కంజర్ల శ్రీశైలం, బీఆర్ఎస్వి కోఆర్డినేటర్ చిన్న, బీఆర్ఎస్ యూత్ నాయకులు పృథ్వీ రాజ్, మాణిక్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు పరమేష్ యాదవ్, ఇంద్ర రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, బేకు యాదవ్, గ్రామ నాయకులు మధు, రమేశ్, ప్రభాకర్ యాదవ్, ఈశ్వరయ్య, శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# కారు కోసం ప్రత్యేక సంఖ్య

### -27.50 లక్షలకు అమ్ముడైన '0001'!

నోయిడా %-% డిసెంబర్ 9

నోయిడాలో ప్రైవేట్ వాహనాల ప్రత్యేక నంబర్ల కోసం నిర్వహించిన ఆన్లైన్ వేలం పెద్ద రికార్డునే సృష్టించింది. అత్యంత ప్రాధాన్యమున్న యుపి 16 ఎఫ్ హెచ్ 0001 సంఖ్య ఈసారి ఆశ్చర్యకరమైన మొత్తానికి అమ్ముడై అందరి దృష్టినీ తనవైపు తిప్పుకుంది. ప్రారంభ బిడ్ కేవలం ?33,333 మాత్రమే ఉండగా, పోటీ పెరుగుతూ చివరకు ఈ సంఖ్య ?27.50 లక్షలకు చేరింది. ఈ సంఖ్యను దక్కించుకున్నది నోయిడాకు చెందిన ఏవియోరియన్ ప్రైవేట్ లిమిటెడ్ అనే ఔషధ సంస్థ. కంపెనీ యాజమాన్యం నూతన మెర్సిడెస్ వాహనం కోసం ఈ నంబర్ను




బుక్ చేసుకోగా, నియమాల ప్రకారం ముందుగా డిపాజిట్ చేసిన మొత్తం, అనంతరం నిర్ణీత సమయంలో పూర్తి చెల్లింపు పూర్తిచేయడంతో ఈ ప్రత్యేక సంఖ్య అధికారికంగా వారి పేరుమీద నమోదైంది. ఉత్తరప్రదేశ్ సహా ఢిల్లీ%-%ఎన్సీఆర్ ప్రాంతంలో 0001 సంఖ్యకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. వ్యాపారవేత్తలు, సంస్థలు, హై-ప్రొఫైల్ వాహన యజమానులు ఈ సంఖ్యను ప్రతిష్టగా భావిస్తారు. అందువల్ల ప్రతిసారీ వేలంలో భారీ పోటీ నెలకొంటుంది. గతంలోనూ ఇలాంటి ప్రత్యేక సంఖ్యలు అధిక బిడ్లకే అమ్ముడయ్యాయి. అయితే ఈసారి వచ్చిన ధర పూర్వ రికార్డులను మించి నిలిచింది.వేలం ద్వారా పొందిన మొత్తం ప్రభుత్వ ఖాతాలోకి చేరుతుంది. వాహన యజమానులు తమకు నచ్చిన సంఖ్యను ముందుగానే బుక్ చేసుకోవచ్చు. ఈసారి యుపి 16 ఎఫ్ హెచ్ 0001 సంఖ్యకు లభించిన ఆదరణ మరోసారి ఈ నంబర్కు ఉన్న ప్రత్యేకతను స్పష్టంగా చూపించింది.



## గడ్డపోతారం పాఠశాలలో విజ్ఞాన్ మేళా నిర్వహణ

పటాన్చెరు, డిసెంబర్ 09(

జిన్నారం మండలంలోని గడ్డపోతారం ప్రాథమిక పాఠశాలలో ఏఈటీ ల్యాబ్ ఆధ్వర్యంలో మంగళవారం విజ్ఞాన్ మేళాను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, కంపెనీ ప్రతినిధులు,ఎంఈఓ కె. విజయకుమార్ పాల్గొన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు ఇలాంటి వినూత్న కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తమని ఇంచార్జి ఎంఈఓ విజయ్ కుమార్ పేర్కొన్నారు. పాఠశాలల్లో విజ్ఞాన్ మేళాలు నిర్వహిస్తూ విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడుతున్నందుకు కంపెనీ ప్రతినిధులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# చిన్న మార్పుతో లక్షలు ఆదా

### - లోన్ ఏళ్లకు ముందే క్లోజ్!

హైదరాబాద్ డిసెంబర్ 9 :

ఇల్లు కొంటే ఆనందమే కానీ, ఏళ్ల తరబడి ఈఎంఐలు కట్టాల్సి రావడం వల్ల మధ్య తరగతి కుటుంబాలు పడే ఒత్తిడి చాలా ఎక్కువ. అయితే చెల్లింపు విధానంలో ఒక చిన్న మార్పు చేస్తేనే, ఏళ్ల ముందుగానే లోన్ క్లోజ్ చేసుకోవచ్చు, పైగా లక్షల రూపాయలు సేవ్ చేసుకోవచ్చు. ఇదే విషయాన్ని ఆర్థిక నిపుణుడు నితిన్ కౌశిక్ ఒక సులభమైన చిట్కాతో వివరించారు. సాధారణంగా అందరూ నెలకు ఒకసారి ఈఎంఐ చెల్లిస్తారు. సంవత్సరానికి మొత్తం 12 ఈఎంఐలు. కానీ నితిన్ కౌశిక్ చెప్పింది ఏమిటంటేనెలవారీగా కాదు%ొ% ప్రతి 15 రోజులకు ఒకసారి చిన్న మొత్తాన్ని చెల్లించండి.

అంటే నెలలో ఒక ఈఎంఐకు బదులుగా రెండు చిన్న ఈఎంఐలు చెల్లించాలి. ఇలా చేస్తే అద్భుతం జరుగుతుంది%ొ

%సంవత్సరానికి మీరు 26 సగం చెల్లింపులు (ప్రతి 15 రోజులకు రెండు) చేస్తారు. ఇవి కలిపితే 13 పూర్తి ఈఎంఐలకు సమానం. ఈ అదనపు ఈఎంఐ పూర్తిగా అసలు మొత్తాన్ని తగ్గించడానికే వెళుతుంది. ఫలితంగా: ఇంటి లోన్ మీద వడ్డీ చాలా వరకు తగ్గుతుంది. కాలపరిమితి 20%-%30 ఏళ్ల నుంచి 6%-%7 సంవత్సరాలు తగ్గుతుంది

మొత్తం మీద 12%-%18 లక్షలు వరకూ సేవ్ చేసుకునే అవకాశం ఉంటుంది. ఇదంతా చేయడానికి బ్యాంక్తో వడ్డీ రేటుపై మళ్లీ చర్చలు అవసరం లేదు. లోన్ షరతులు మార్చాల్సిన పని లేదు. కేవలం చెల్లింపు పద్ధతినే రీ-అరేంజ్ చేస్తే సరిపోతుంది. అయితే ఒకటి మాత్రం జాగ్రత్తుప్రతి బ్యాంక్ రెండు వారాల చెల్లింపులను అనుమతించదు. కాబట్టి ముందుగా మీ రుణదాత వద్ద ఇది అందుబాటులో ఉందో లేదో చెక్ చేసుకోవాలి. మొత్తం మీద చిన్న మార్పుతో పెద్ద మొత్తాన్ని ఆదా చేసుకునే అవకాశం ఇది. హోమ్ లోన్ ఉన్న ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన స్మార్ట్ ప్లానింగ్ ఇదే.




# అవినీతి నిర్మూలనకు సామూహిక కట్టుబాటు అవసరం

**- ఖమ్మంలో అవినీతి నిరోధక వారోత్సవ ర్యాలీ - జిల్లా జడ్జి రాజగోపాల్ ఆధ్వర్యంలో అవినీతికి వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన**

**- టోల్ఫ్రీ '1064'ఫిర్యాదుదారుల వివరాలు గోప్యం - అవినీతి నిరోధక దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు**

ఖమ్మం, డిసెంబర్ 9

అంతర్జాతీయ అవినీతి నిరోధక దినోత్సవం సందర్భంగా అవినీతి నిర్మూలనపై ప్రజల్లో అవగాహన పెంపు కోసం ఖమ్మం పట్టణంలో విస్తృత కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 3 నుంచి 9 వరకు అవినీతి నిరోధక వారోత్సవాన్ని పాటిస్తున్న తెలంగాణ అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో, ఖమ్మం జిల్లా జడ్జి జి. రాజగోపాల్ నేతృత్వంలో ర్యాలీ జరిగింది. న్యాయ అధికారులతో పాటు 'అనిశా' బృంద సభ్యులు మరియు ఇతర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వివిధ కాలేజీలు, పాఠశాలల ఉపాధ్యాయులు, లెక్చరర్లు, విద్యార్థులు కూడా ర్యాలీలో భాగమయ్యారు. పట్టణంలో అవినీతి వ్యతిరేక నినాదాలు, టోల్ఫ్రీ 1064 నెంబర్ ఉన్న బ్యానర్లతో




ఈ ర్యాలీ నిర్వహించబడింది. ఈ నెంబర్ ద్వారా లంచం డిమాండ్ చేసే ఘటనలను తక్షణమే ఫిర్యాదు చేయవచ్చని అధికారులు ప్రజలకు సూచించారు."ఎవరైనా లంచం అడిగితే వెంటనే 1064 కు కాల్ చేయండి, ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి" అని జిల్లా జడ్జి ప్రజలకు స్పష్టం చేశారు. అవినీతి రహిత సమాజ నిర్మాణానికి ప్రతి పౌరుడు బాధ్యతగా




వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. అవినీతి నిరోధక వారోత్సవం సందర్భంగా జిల్లాలో వివిధ అవగాహన కార్యక్రమాలు, చర్చావేదికలు, మానవ శ్రేణులు కూడా నిర్వహించబోతున్నట్లు అధికారులు తెలిపారు.

పౌరులు చురుకైన భాగస్వామ్యంతో అవినీతి నిర్మూలన సాధ్యమవుతుందని, యువత ఈ ఉద్యమంలో ముందుండాలని అధికారులు కోరారు

# ఉద్యమ గతిని మలుపుతిప్పిన రోజు దీక్షదివాస్

### -పటాన్చెరు లో ఘనంగా దీక్షదివాస్ వేడుకలు

పటాన్చెరు, డిసెంబర్ 9 :

తెలంగాణ రాష్ట్ర సాధనకు చారిత్రాత్మక మైలురాయిగా నిలిచిన డిసెంబర్ 9వ తేదీని 'విజయ్ దివస్'గా రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుపుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు పిలుపు మేరకు పటాన్చెరులో మంగళవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పటాన్చెర్ లో జరిగిన విజయ్ దివస్ కార్యక్రమం ఉత్సాహంగా ఉద్దేశ్యపూర్వకంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పటాన్చెరు కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ 9 తెలంగాణ ఉద్యమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచే 'దీక్ష దివస్' అని పేర్కొన్నారు. కే.సీ.ఆర్ చేపట్టిన నిరాహార దీక్షలు ప్రజల్లో ఉద్యమ జ్వాలను రగిలించాయని, ఆయన ధైర్యం, నిబద్ధత రాష్ట్ర సాధనకు మూలశక్తిగా నిలిచిందని గుర్తుచేశారు. ఉద్యమకారుల త్యాగాలు,విద్యార్థుల ప్రాణత్యాగాలు, ప్రజల మద్దతు కలిసి తెలంగాణ నిర్మాణానికి బలమైన పునాది అయ్యాయని చెప్పారు. ప్రతి కార్యకర్త ఉద్యమ స్ఫూర్తితో ప్రజల అభ్యున్నతికి శ్రమించాలి అని పిలుపునిచ్చారు. తదుపరి కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ విజయ్ దివస్ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. కే.సీ.ఆర్ నిరాహార దీక్ష, ఉద్యమకారుల త్యాగాలు, బీఆర్ఎస్ నిరంతర పోరాటం తెలంగాణ రాష్ట్ర సాధనకు ప్రధాన శక్తి అయ్యాయని అన్నారు. కార్యకర్తలు ప్రజల కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐలాపూర్ మాణిక్ యాదవ్ పాల్గొని దీక్ష దివస్ ప్రాధాన్యత, ఉద్యమ త్యాగాలు, బీఆర్ఎస్ పోరాట స్ఫూర్తి గురించి సందేశం ఇచ్చారు. అనంతరం పటాన్చెరు ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ విజయ్ దివస్ కార్యక్రమంలో పటాన్చెరు కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, శ్రీకాంత్ గౌడ్, సోమిరెడ్డి, తొంట అంజయ్య యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, జగదీష్, యునుస్, పరమేష్, పృథ్విరాజ్, కృష్ణ




క్రాంత్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు. అనేక మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు



# వి. శాంతారామ్ బయోపిక్‌లో కథానాయికగా తమన్నా

ముంబై %-% డిసెంబరు 9

భారతీయ సినీ చరిత్రలో మహోన్నత స్థానాన్ని సంపాదించిన దిగ్గజ దర్శక%-%నట%-%నిర్మాత వి. శాంతారామ్ జీవితం ఇప్పుడు వెండితెరపై రూపుదిద్దుకోబోతోంది. ఆయన పేరును వర్తమాన తరాలకు పరిచయం చేసే ఈ భారీ బయోగ్రాఫికల్ చిత్రం బాలీవుడ్‌లో ప్రతిష్ఠాత్మకంగా నిర్మితమవుతోంది. ఈ జీవితకథా చిత్రానికి 'వి. శాంతారామ్' అనే పేరునే ఖరారు చేశారు. ప్రధాన పాత్రలో యువ నటుడు సిద్దాంత్ చతుర్వేది నటిస్తుండగా, దర్శకుడిగా అభిజీత్ శిరీష్ దేశ్‌పాండే వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే సిద్దాంత్ ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేసిన చిత్రబృందం, ఇప్పుడు హీరోయిన్‌గా తమన్నా భాటియాను అధికారికంగా ప్రకటించింది. ఆమె ఆకట్టుకునే ఫస్ట్ లుక్‌ను కూడా విడుదల చేశారు. ఈ భారీ ప్రాజెక్టును రాహుల్ కిరణ్ శాంతారామ్, సుభాష్ కాలే, సరిత అశ్విన్ వర్దే కలిసి నిర్మిస్తున్నారు. సైలెంట్ సినిమాల యుగం నుంచి టాకీల కాలం, ఆపై రంగుల చిత్రాల దశ వరకు భారత సినీ ప్రపంచం ఎదుర్కొన్న మార్పులను, ఆ ప్రయాణంలో వి. శాంతారామ్ చేసిన అద్భుత కృషిని ఈ చిత్రం సజీవంగా చూపించబోతోంది. వి. శాంతారామ్ సినీ ప్రయాణం 1901 నవంబరు 18న మహారాష్ట్రలోని కోల్హాపూర్‌లో జన్మించిన శాంతారామ్, 1921లో నటుడిగా తొలి అడుగు వేశారు. తరువాత దర్శకుడిగా 55కు పైగా చిత్రాలు తీర్చిదిద్దారు. నిర్మాతగా 92 సినిమాలకు పైగా వ్యవహరించారు. ఆయన స్థాపించిన ప్రభాత్ ఫిల్మ్ కంపెనీ (1929), రాజ్‌కమల్ కళామందిర్ (1942) భారత చిత్ర పరిశ్రమకు చిరస్మరణీయ సంస్థలుగా నిలిచాయి. సినీ రంగానికి చేసిన అసమాన సేవలకు గాను భారత ప్రభుత్వం శాంతారామ్‌కు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు (1985), మరణానంతరం




పద్మవిభూషణ్ (1992) పురస్కారాలతో గౌరవించింది. ఇప్పుడీ మహానుభావుడి ప్రయాణం తెరపై ఎలా ఆవిష్కృతమవుతుందో అన్న ఆసక్తి సినీ వర్గాల్లో పెరుగుతోంది.

# త్రీ ఇడియట్స్ సీక్వెల్ వస్తోంది


## - అమీర్-హిరానీ కాంబో మళ్లీ క్రేజీ రైడ్‌కు సిద్ధం!

ముంబై %-% డిసెంబరు 9

భారత సినీ ప్రేక్షకులను చిరకాలం మ్యాజిక్‌లో ముంచేసిన 'త్రీ ఇడియట్స్' ఇప్పుడు సీక్వెల్‌తో మళ్లీ ప్రేక్షకుల ముందుకు రాబోతుందని తాజా సమాచారం చెబుతోంది. అమీర్ ఖాన్, మాధవన్, షర్మన్ జోషి ప్రధాన పాత్రల్లో వచ్చిన ఈ కల్ట్ క్లాసిక్ సినిమా భారతీయ సినిమా చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించిన సంగతి తెలిసిందే. ఈ ఐకానిక్ చిత్రం సీక్వెల్‌పై ఎన్నో సంవత్సరాలుగా వస్తున్న వార్తలకు ఇప్పుడు నిజమైన రూపం దక్కినట్టు తెలుస్తోంది.

సీక్వెల్‌కు సంబంధించిన స్క్రిప్ట్ పూర్తిగా ఫైనల్ అయ్యిందని బాలీవుడ్ వర్గాలు వెల్లడించాయి. రాజ్ కుమార్ హిరానీ%-%అమీర్ ఖాన్ కాంబినేషన్ మళ్లీ జోష్‌లో ఉందని, మొదటి భాగం అందించిన ఫన్, ఎమోషన్, జీవితాన్ని మార్చే సందేశాలు %-% ఇవన్నీ కొత్త యాంగిల్‌లో, కొత్త జర్నీతో తిరిగి వచ్చే అవకాశముందని టీం భావిస్తుంది.

తాజా కథనం ప్రకారం%ొ% కథ 15 ఏళ్ల తర్వాత మొదటి భాగం ముగిసిన చోట నుంచే ముందుకు సాగనుందట. హీరోలైన రాంచో, ఫర్హాన్, రాజు %-% జీవితంలో పెద్ద పెద్ద మార్పులతో, వారివారి దారుల్లోకి వెళ్లిపోయిన




తర్వాత మరో కొత్త అడ్వెంచర్ కోసం మళ్లీ కలుసుకోవడం ఈ సీక్వెల్ కథలో కీలకం కానుంది. దాదా సాహెబ్ ఫాల్కే బయోపిక్ నిలిచిపోవడంతో రాజ్ కుమార్ హిరానీ తన పూర్తి దృష్టినీ 'త్రీ ఇడియట్స్ 2' పై పెట్టినట్టు సమాచారం. ఒరిజినల్ సినిమా గొప్పదనానికి ఏమాత్రం నష్టం కలగకుండా, అలాగే కొత్త కథకు శక్తివంతమైన స్క్రీన్‌ప్లే ఇవ్వాలనే లక్ష్యంతో స్క్రిప్ట్‌ను తీర్చిదిద్దుతున్నారట. ఎప్పుడొస్తుందన్నది కంటే%ొ% "ఎలా వస్తోంది" అన్నదే ముఖ్యం అన్నట్టు, హిరానీ ఈ సీక్వెల్‌ను కూడా అదే లెజెండరీ లెవెల్‌లో తీసుకురావడానికి పట్టుదలతో ఉన్నాడు. ప్రేక్షకులు ఎంతోకాలం ఎదురు చూసిన 'త్రీ ఇడియట్స్' సీక్వెల్ ఇప్పుడు ఫుల్ ఫోకస్‌లోకి రావడంతో హైప్ ఆకాశాన్నంటుతోంది.

# స్పిరిట్‌లో ప్రభాస్ ఎంట్రీ సాంగ్‌దే థియేటర్లను షేక్ చేయనున్నదా?

## -భారీ సెట్‌పై తాజా అప్‌డేట్

హైదరాబాద్ %-% డిసెంబరు 9

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్%-%సెన్సేషన్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో వస్తోన్న 'స్పిరిట్' సినిమాపై రోజురోజుకీ అంచనాలు ఆకాశాన్ని అంటుతున్నాయి. 'అర్జున్ రెడ్డి', 'కబీర్ సింగ్', 'యానిమల్' తరహా రా%-%ఇంటెన్స్ కథలతో వంగా చూపించిన మాస్ మేకింగ్ స్టైల్ వల్ల, ఈసారి ప్రభాస్‌ను ఎలాంటి వైల్డ్ అవతారంలో చూపిస్తాడో అన్న ఆసక్తి గరిష్ఠానికి చేరింది. తాజా సమాచారం ప్రకారం'స్పిరిట్' కోసం ఒక అత్యంత భారీ పోలీస్ స్టేషన్ సెట్‌ను నిర్మిస్తున్నారు. ఇది సాధారణ సెట్ మాత్రమే కాకుండా, సినిమాలో కీలక పాత్ర పోషించేలా భారీగా, రియలిస్టిక్ స్టైల్‌లో ప్రత్యేక డిజైన్‌తో తయారవుతోంది. ఈ సెట్‌లోనే ప్రభాస్ ఎంట్రీ సాంగ్‌ను చిత్రీకరించడానికి ప్రిపరేషన్స్ జరుగుతున్నాయి. వంగా సినిమాల్లో హీరో ఎంట్రీ ఎంత వైల్డ్, ఎంత ఇంపాక్ట్‌ఫుల్‌గా ఉంటుందో ప్రేక్షకులందరికీ తెలిసిందే. అదే స్టైల్‌ను మించి, ప్రభాస్‌కు మరింత రా, అగ్రెసివ్, మాస్ ఎంట్రీని ఈసారి ప్లాన్ చేస్తున్నారని సినీ వర్గాలు చెబుతున్నాయి. పాటతోపాటు ఈ లొకేషన్‌లోనే ఒక భారీ యాక్షన్ ఎపిసోడ్ కూడా షూట్ చేయడానికి సిద్ధమవుతున్నారు. డార్క్ లైటింగ్, ఇంటెన్స్ ఫ్రేమింగ్, వంగా మార్క్ స్టైల్ గా ప్రేక్షకులను థియేటర్లలో తాళ్లతో ఉర్రూతలూగించేలా మాస్ ఎనర్జీ క్రియేట్ అవుతుందని టాక్. ఇన్‌సైడ్ బజ్ ప్రకారం, ప్రభాస్ ఇప్పటివరకు ఎప్పుడూ చేయని రీతిలో ఒక వైల్డ్, రఫ్, రా పోలీస్ ఆఫీసర్గా కనిపించబోతున్నారు. లుక్ నుంచి బాడీ లాంగ్వేజ్ వరకు, ఈ పాత్ర పూర్తిగా ఇంటెన్స్‌తో నిండిపోయి, వంగా ట్రీట్‌మెంట్‌తో మరో లెవెల్‌కు వెళ్లనుంది. ఇప్పటికే చిత్ర బృందం పూజా కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో గ్రాండ్‌గా నిర్వహించింది. ప్రస్తుతం



భారీ సెట్లతో షూటింగ్‌కు సన్నాహాలు జరుగుతున్నాయి. ప్రతి కొత్త అప్‌డేట్‌తో సినిమాపై అంచనాలు మరింత పెరుగుతున్నాయి. ప్రభాస్%-%వంగా కాంబినేషన్ నుంచి ప్రేక్షకులకు కావలసిందిబ్లడ్ రష్ ఇచ్చే మాస్, ఎమోషన్, వైలెన్స్, ఆథారిటీవ్ పోలీస్ పవర్. ఇవి అన్నీ 'స్పిరిట్'లో రెట్టింపు అవుతాయని సినీ విశ్లేషకుల అంచనా

# సునయన యెల్ల - అరబ్ యూట్యూబర్ ఖలీద్‌తో పెళ్లి?

హైదరాబాద్ - డిసెంబరు 9

తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమైన నటి సునయన యెల్ల వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వార్తలు ప్రస్తుతం సోషల్ మీడియాలో దుమ్మురేపుతున్నాయి. 'కుమారి వర్సెస్ కుమారి'తో ఎంట్రీ ఇచ్చి, 'రాజ రాజ చోర'తో మంచి గుర్తింపు తెచ్చుకున్న సునయన, ఇటీవల నాగార్జున నటించిన 'కుబేర'లో కనిపించి మళ్లీ టాక్‌లోకి వచ్చింది. కానీ ఇప్పుడు ఆమె సినీ క్యారియర్ కాకుండా%ొ% పెళ్లి వార్తే హాట్ టాపిక్. వైరల్ అవుతున్న సమాచారం ప్రకారం సునయన త్వరలోనే పాపులర్ అరబ్ కంటెంట్ క్రియేటర్ ఖలీద్ ఏఐ అమేరితో పెళ్లి పీటలెక్కబోతుందట. యూట్యూబ్‌లో 5.82 మిలియన్, ఇన్‌స్టాగ్రామ్‌లో 3.2 మిలియన్ ఫాలోవర్లు ఉన్న ఖలీద్ మధ్యప్రాచ్యంలో అత్యంత ప్రాచుర్యం పొందిన క్రియేటర్లలో ఒకరు. ఇటీవల ఆయన తన పుట్టినరోజు వేడుకల ఫోటోలను షేర్ చేశాడు. వాటిలో ఒక ఫొటోలో%ొ%ఖలీద్%-%సునయన కలిసి కనిపించడం, అందమైన పుట్టినరోజు జరిపినందుకు ధన్యవాదాలు అంటూ క్యాప్షన్ పెట్టడం,

ఈ జంటపై నెటిజన్లకు కొత్త సంకేతం



ఇచ్చింది. దీంతో "ఇద్దరూ రిలేషన్‌లో ఉన్నారేమో?", "ఇప్పుడు పెళ్లేనా?" అంటూ చర్చలు ఒక్కసారిగా వైరల్ అయ్యాయి. సునయన కూడా గతంలో ఖలీద్ ప్రియురాలి చేతిలో కనిపించిన ఎంగేజ్‌మెంట్ రింగ్స్ ఉన్న ఫోటోను లైక్ చేయడం%ొ% రూమర్లకు మరింత బలం చేకూర్చింది. గమనికగా చెప్పాలంటే

ఖలీద్ తన మాజీ భార్య సలామా మహ్మద్తో 2024లో విడాకులు తీసుకున్నారు. 2007లో పెళ్లయిన వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇదిలా ఉండగా, సునయన%-%ఖలీద్ ఎంగేజ్మెంట్ లేదా పెళ్లిపై ఇరువురూ అధికారికంగా మాత్రం ఇంకా ఏ ప్రకటన చేయలేదు. అభిమానులు మాత్రం త్వరలో ఈ క్రేజీ కపుల్ నుంచే ఏదో స్పష్టత వస్తుందని ఆశతో ఎదురుచూస్తున్నారు.

# ఇంగ్లండ్‌కు మరో షాక్



## - యాషెస్ నుండి వుడ్ ఔట్

## - కమిన్స్ అడిలైడ్‌కు రెడీ

హైదరాబాద్ %-% డిసెంబర్ 9

యాషెస్ సిరీస్‌లో ఇంగ్లండ్‌కు ఎదురుదెబ్బలు ఆగేలా లేవు. తొలి రెండు మ్యాచ్‌ల్లో ఘోర పరాజయాలు చవిచూసిన బెన్ స్టోక్స్ సేన మరోసారి బలహీనపడింది. ప్రధాన వేగి మార్క్ వుడ్ మోకాలి గాయం మళ్లీ తీవ్రం కావడంతో సిరీస్ మొత్తానికి తప్పుకున్నాడు. గబ్బా పోరులో ఆడలేని వుడ్, మిగిలిన మూడు టెస్టులకు కూడా అందుబాటులో ఉండడంలేదు. ఏడాది నుంచి గాయాలతో ఇబ్బంది పడుతున్న అతడు ఇప్పుడు స్వదేశంలోని పునరావాస కేంద్రంలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందనున్నాడు. ఇంతలో ఆస్ట్రేలియా జట్టుకూ దెబ్బ తప్పలేదు. తొడకండరాల గాయంతో తొలి రెండు టెస్టులకు దూరమైన జోష్ హేజిల్‌వుడ్ ఈ సిరీస్ మొత్తం తప్పుకుంటున్నాడు. అడిలైడ్ పోరుకు సిద్ధం కావాలన్న జట్టు ప్రయత్నం ఫలించలేదు. అయితే వచ్చే ఏడాది జరగబోయే ఇరవై ఇరవై ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకుని అతడిని పూర్తిగా కోలుకునేలా విశ్రాంతి ఇచ్చినట్లు ప్రధాన కోచ్ ఆండ్రూ మెక్‌డొనాల్డ్ తెలిపారు. ఆస్ట్రేలియా శిబిరంలో మరోవైపు శుభవార్త కూడా చేరింది. గాయం నుంచి పూర్తిగా కోలుకున్న ప్యాట్ కమిన్స్ అడిలైడ్ టెస్టులో జట్టుని నడిపించబోతున్నాడు. తొలి రెండు పోరుల్లో ఆస్ట్రేలియాకు విజయాలు అందించిన స్టీవ్ స్మిత్ మూడో టెస్టులో ఉపసారథిగా కొనసాగనున్నాడు. డిసెంబర్ 17న ప్రారంభమయ్యే అడిలైడ్ పరీక్షలో కమిన్స్ రాకతో ఆస్ట్రేలియా బౌలింగ్ బలం మరింత పెరుగుతుందని విశ్లేషకుల అభిప్రాయం. తొలి రెండు మ్యాచ్‌ల్లోనే బలహీనతలు బయటపడిన ఇంగ్లండ్‌కు మార్క్ వుడ్ గైర్హాజరు మరింత చిక్కు పరిస్థితే. బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ లయ దొరకని బెన్ స్టోక్స్ సేన అడిలైడ్‌లో అయినా తిరిగి పుంజుకోవాలని తహతహలాడుతోంది. మరోవైపు 2-0 ఆధిక్యంలో ఉన్న ఆస్ట్రేలియా ఈ పోరుతోనే సిరీస్‌ను కైవసం చేసుకోవాలని చూస్తోంది.

# రస్సెల్ అరుదైన ఘనత

## - టీ20ల్లో చరిత్ర సృష్టించిన కెరేబియన్ ధాటివీరుడు



అబుదాబి డిసెంబర్ 9

కెరేబియన్ విధ్వంసకర ఆల్‌రౌండర్ ఆండ్రే రస్సెల్ టీ20 చరిత్రలో చిరస్మరణీయ అధ్యాయాన్ని రాశాడు. ప్రపంచవ్యాప్తంగా అన్ని లీగ్‌లను కలుపుకుని టీ20 ఫార్మాట్‌లో 5000కు పైగా పరుగులు, 500కు పైగా సిక్సులు, 500కు పైగా వికెట్లు పూర్తి చేసిన తొలి ఆటగాడిగా రస్సెల్ అరుదైన ఘనత నమోదు చేశాడు. ఈ మూడు విభాగాల్లోనూ ఒకేసారి ఇలాంటి రికార్డు సాధించడం ఇప్పటివరకు ఎవరూ చేయలేని విషయం. ఐఎల్టి 20లో అబుదాబి నైట్ రైడర్స్ తరఫున ఆడుతున్న రస్సెల్ తన 500వ టీ20 వికెట్‌ను తాజాగా సాధించాడు. మొత్తంగా 576 టీ20 మ్యాచ్‌లు ఆడిన రస్సెల్ ఇప్పటి వరకు 9496 పరుగులు, 772 సిక్సర్లు, 500 వికెట్లు ఖాతాలో వేసుకున్నాడు. పవర్ హిట్టర్‌గా, డెత్ ఓవర్ల స్పెషలిస్ట్‌గా, బౌలర్‌గా ఇలా అన్ని వైపులా మ్యాచ్‌ను మార్చగలిగే అరుదైన ఆల్‌రౌండర్‌గా రస్సెల్ తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నాడు. టీ20ల్లో 5000ం పరుగులు, 500ం వికెట్లు కలిగిన ఆటగాళ్ల జాబితాలో డ్వేన్ బ్రావో, షకీబ్ అల్‌హసన్ వంటి దిగ్గజాలు ఉన్నా%ొ% మూడు విభాగాల్లోనూ (రన్స్%-%సిక్సులు%-%వికెట్లు) ఒకేసారి 500ం మార్క్‌ను దాటిన ఏకైక క్రికెటర్‌గా రస్సెల్ నిలిచాడు. టీ20ల వేగవంతమైన ఫార్మాట్‌కు నిజమైన నిర్వచనం రస్సెల్ అన్నట్లుగా అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు.